Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
5-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 335

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# 36 మంది నక్సల్స్ మృతి

## ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో భీకర ఎన్‌కౌంటర్

## మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

## మృతులు పీఎల్‌జీఏ 5, 6 కంపెనీ సభ్యులు?

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 4: పచ్చటి ప్రకృతిలో తుపాకులు గర్జించాయి. నట్టడివిలో నెత్తుటేర్లు ప్రవహించాయి. ఆయువుపట్టు లాంటి దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య శుక్రవారం భీకర పోరాటం జరిగింది. పోలీసుల తూటాలకు పెద్ద ఎత్తున సాయుధ నక్సలైట్లు ప్రాణాలు విడిచారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్ జిల్లా ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధిలోని నెందూర్ – తులతులీ

మిగతా 2లో

# రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

## రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు


## రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

## తొర్రూరు రైతు ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు



**మహబూబాబాద్,(క్రైమ్ మిర్రర్):** పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది.



# అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడి

## ఈ దశలో కోర్టు జోక్యం సరికాదు

## గ్రూప్ 1పై హైకోర్టులో టీజీపీఎస్సీ వాదనలు


## గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై పిటీషన్లపై విచారణ

హైదరాబాద్,అక్టోబర్4: తెలంగాణ గ్రూప్ 1 నోటిఫికేషన్‌పై హైకోర్టులో పిటీషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. 2022లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా

మిగతా 2లో

# నేడు హర్యానా పోలింగ్..

## పోలింగ్ కేంద్రాలవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు



మిగతా 2లో

# మరో 20 లక్షల మందికి త్వరలోనే రుణమాఫీ

## ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడవద్దు

## రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తాం

### అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం

### ఖచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతాం

### రుణ మాఫీ పూర్తి చేసి రైతు భరోసా ప్రారంభిస్తాం

### రైతన్నల ఆదరణతో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం

### తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం మాట్లాడుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.. కష్టమైనా ఒక పథకాన్ని ఆపైన సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తాం.. అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం.. ఖచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతాం అననారు. ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడవద్దు అని కోరారు. అలాగే, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. 25 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. మరో 25 వేల కోట్లు రైతుల ఖాతాలోకి రావాల్సినవి ఉన్నాయి.. మరో 20 లక్షల మంది రైతులకు త్వరలో రైతు రుణ మాఫీ డబ్బులు జమ చేస్తామని ఆయన చెప్పుకొచ్చారు.

మిగతా 2లో



# పశ్చిమాసియా దెబ్బకు మార్కెట్ కుదేల్..

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు

## 808 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

పశ్చిమాసియాలో చోటుచేసుకున్న యుద్ధ వాతావరణం కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ భారీగా పతనమైంది.

మిగతా 2లో



# నాగార్జున పిటిషన్ పై విచారణ వాయిదా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు అక్కినేని నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు గురువారం నాంపల్లి మనోరంజన్ కోర్టులో పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే.

## బాబుకు భయం లేదు..

# భక్తి లేదు..

## బాబు చెప్పినవి అన్నీ అబద్ధాలే..

### సిబిఐ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నా

### చంద్రబాబుకు సుప్రీంలో ఎదురుదెబ్బ తగిలింది

### సుప్రీం ఆదేశాలపై జగన్ విమర్శలు



# 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

## రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు

### సీఎం బండారం మరోసారి బట్టబయలైంది

### 100% రుణమాఫీ పూర్తి చేశామన్నది డొల్లమాటలే

### రాబందు ప్రభుత్వంతో రైతులకు ప్రయోజనం లేదు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందని కేటీఆర్ అన్నారు.

మిగతా 2లో

# లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను వెలికి తీయాలి


## స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయండి

## ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ అవసరం

## తిరుమల లడ్డూపై సుప్రీం కీలక నిర్ణయం

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో సుప్రీంకోర్టు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేయడమే కాకుండా కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది.



# 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

(మొదటి పేజీ తరువాయి)

100% రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి డొల్లమాటలే అని మరోసారి తేలిపోయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్న సన్నాసి మాటలు మోసం తప్ప మరొకటి కాదా అని ప్రశ్నించారు. రాబందు ప్రభుత్వం ఉంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, రేవంత్ అసమర్థత ధాన్యం దాతలకు కోలుకోలేని శాపమని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని మాయమాటలు చెప్పి.. మరోవైపు 10 నెలల తర్వాత కూడా 20 లక్షల మందిని మోసం చేశారని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి ?? అని ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే.. 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో ?? అని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదు.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబందుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోని శాపం అని ట్విటర్ వేదికగా సీఎం పై మండిపడ్డారు.

# రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

(మొదటి పేజీ తరువాయి)

కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క %-% సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడు లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు సప్పుడు లేదు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీష్ రావు అని సవాల్ విసిరిండు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4314 మందికి రుణమాఫీ కాలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు. రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. 31 సాకులు పెట్టి రుణమాఫీ ఎగబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్దాల పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఆగష్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తామని అన్ని దేవుళ్లపై ఒట్టుపెట్టి మోసగాడిగా మారారని హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి మొనగాడు కాదు మోసగాడు అని విమర్శించారు. 31 కుంటి సాకులు చెప్పి రేవంత్ రుణమాఫీ ఎగ్గొడుతున్నారని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోమని హరీష్‌రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దసరాలోపు రైతుబంధు డబ్బులు ఇవ్వాలని హరీష్‌రావు కోరారు.హామీలు అమలు చేసే వరకూ రేవంత్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఒక్క బస్సు తప్ప రేవంత్ పాలన అంతా తుస్సేనని హరీష్‌రావు విమర్శించారు. రైతులు చనిపోయినా రేవంత్‌కు కనికరం లేదా అని ప్రశ్నించారు. ప్రజల నుంచి నిరసన వచ్చినప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు నిలదీయాలని అన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి గుండాగిరిచేస్తే బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఊరుకోరని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. పాలకుర్తికి ఇద్దరు ఎమ్మెల్యేలట... అయినా అభివృద్ధి జరగడం లేదని హరీష్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్, అబద్దాలకోరు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శలు చేశారు. ఇవాళ (శుక్రవారం) తొర్రూరులో ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి, మాలోతు కవిత, రుణమాఫీ కానీ రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకరరావు మాట్లాడుతూ... సీఎం అయ్యాక రేవంత్‌రెడ్డి అబద్దాలు ఎక్కువ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఎందుకు ఓడించామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. రుణమాఫీ చేసేదాక వదిలిపెట్టామని ఎర్రబెల్లి దయాకర్ రావు హెచ్చరించారు.

## మరో 20 లక్షల మందికి త్వరలోనే రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

రుణ మాఫీ పూర్తి చేసి రైతు భరోసా ప్రారంభిస్తామని తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు.అలాగే, భారతదేశంలో ఎక్కువ పంటలను సాగు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. మన రాష్ట్రంలో ఒక కోటి 45 లక్షల టన్నుల వరి ధాన్యం పండిస్తున్నాం.. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా సీఎం రేవంత్ రెడ్డి కష్టపడుతున్నాడు.. ఈ సీజన్లో రైతులు ఎక్కువగా సన్న ధాన్యాన్ని పండించారు.. 500 రూపాయలు అదనంగా ఇచ్చి సన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన పాత్ర పోషించారు అని తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. భవిష్యత్ లో కాంగ్రెస్ కు మంచి భవిష్యత్ ఉండాలనే మహేష్ కు పీసీసీ పదవి ఇచ్చింది.. రాష్ట్రంలో ఈ సీజన్ లో కోటి 43 లక్షల టన్నుల ధాన్యం పండుతుంది.. దేశంలోనే ఇది అత్యధిక దిగుబడి.. రైతులు ఎన్ని సన్నాలు పండించిన 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తాం.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫాల్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పుకొచ్చారు.

## పశ్చిమాసియా దెబ్బకు మార్కెట్ కుదేల్..

(మొదటి పేజీ తరువాయి)

హిజ్బుల్లా అధినేత నస్రల్లా మరణం తర్వాత లెబనాన్-ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ప్రభావం మన మార్కెట్‌తో సహా అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఈ వారం వరుస నష్టాలను చవిచూడడంతో లక్షల కోట్లలో ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరిదాకా రెడ్‌లోనే ట్రేడ్ అయ్యాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 808 పాయింట్లు నష్టపోయి 81, 688 దగ్గర ముగియగా.. నిఫ్టీ 235 పాయింట్లు నష్టపోయి 25, 014 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ.83.96 దగ్గర ముగిసింది.ఎన్ఎస్ఈలో ఎం అండ్ ఎం, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బీపీసీఎల్, ఏషియన్ పెయింట్స్ టాప్ లూజర్‌గా ఉండగా.. ఇన్ఫోసిస్, ఓఎన్‌జీసీ, టాటా మోటార్స్, విప్రో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ మినహా అన్ని రంగాల్లో ఆటో, ఎఫ్ఎంసీజీ, రియల్టీ, పవర్, మీడియా, టెలికాం, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 1-2 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒక శాతం నష్టపోయాయి.

## నాగార్జున పిటిషన్ పై విచారణ వాయిదా

నాగార్జున పిటిషన్ పై శుక్రవారం న్యాయస్థానం విచారణ చేపట్టాల్సి ఉండగా వాయిదా పడింది. న్యాయమూర్తి సెలవులో ఉండడంతో విచారణ సోమవారానికి వాయిదా వేశారు. నాగార్జున పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టనున్నారు. కాగా అక్కినేని నాగ చైతన్య, సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. నాగచైతన్య, సమంత విడాకులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ ఆమె మీడియా ముందు సంచలన ఆరోపణలు చేశారు. అయితే.. నాగార్జున, నాగచైతన్య కలిసి సమంతపై ఒత్తిడి తీసుకొచ్చారని.. అది నచ్చకే ఆమె తన భర్తతో విడాకులు తీసుకుందంటూ కొండా సురేఖ ఆరోపణలు చేయటం సర్వత్రా సంచలనంగా మారింది. ఈ విషయంపై అటు ఇండస్ట్రీ ప్రముఖులంతా విరుచుకుపడుతుండగా.. అటు బీఆర్ఎస్ నేతలు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ పరిణామాలతో కొండా సురేఖ కాస్త వెనక్కి తగ్గి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అంటూ ట్వీట్ చేశారు.

# 36 మంది నక్సల్స్ మృతి



(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల మధ్య గల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న పక్కా సమాచారంతో దంతేవాడ, నారాయణపూర్ జిల్లాల పోలీసులు, డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు గురువారం సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో భద్రతా బలగాలు %-% మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి. ఇరువైపులా సుమారు ఏడు సార్లు కాల్పులు జరిగినట్లు సమాచారం. మూడు గంటల భీకర పోరు తరువాత జవాన్ల తాకిడిని తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయారు. కాల్పులు ముగిసిన అనంతరం ఘటనా స్థలాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చేపట్టగా, 36 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మావోయిస్టులకు చెందిన అధునాతన ఆయుధాలు, ఇతర సామగ్రిని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన జరిగిన దంతేవాడ %-% నారాయణపూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

ఈ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టులు పీఎల్‌జీఏ 5, 6 కంపెనీలకు చెందిన సభ్యులుగా పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. 150 మందికి పైగానే సాయుధ మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నట్టు తెలుస్తున్నది. 36 మంది మృతదేహాలు లభ్యమైనట్లు అధికారులు చెబుతున్నప్పటికీ 40 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. అయితే, ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన వారిలో మావోయిస్టు అగ్రనేతలు ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. వరుస ఎన్‌కౌంటర్లతో నష్టపోతున్న మావోయిస్టులకు తాజా ఘటన పెద్ద ఎదురుదెబ్బ.

ఈ కాల్పుల్లో ఒక కంపెనీ మొత్తాన్ని భద్రతా దళాలు తుడిచిపెట్టినట్టు ప్రచారం జరుగుతున్నది. ఒకవేళ అదే జరిగితే మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. మరికొందరు మావోయిస్టులు బుల్లెట్ గాయాలతో తప్పించుకున్నారని, పలువురు మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తున్నది. ఈ ఘటన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రభుత్వాలు సరిహద్దుల్లో రెడ్ అలర్ట్ ప్రకటించాయి.

### ఈ ఏడాదిలోనే 185 మంది మావోల మృతి

మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ 'కగార్' వేగంగా కొనసాగుతున్నది. ఈ క్రమంలో ఇటీవల వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు ఏకపక్షంగా పైచేయి సాధిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్‌లలో 185 మందికి పైగానే మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మహిళా మావోయిస్టుల సంఖ్య కూడా 40కి పైనే ఉంది. తాజా ఎన్‌కౌంటర్‌లో ఎంతమంది మహిళా మావోయిస్టులు ఉన్నారనేది తెలియాల్సి ఉంది.

### తుది శ్వాసతో నక్సలిజం: సీఎం విష్ణుదేవ్

ఈ ఎన్‌కౌంటర్ భారీ ఆపరేషన్ అని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ పేర్కొన్నారు. నక్సలిజం తుదిశ్వాస తీసుకుంటున్నదని, రాష్ట్రం నుంచి నక్సలిజాన్ని పారదోలతామని పేర్కొన్నారు. ఇందుకోసమే కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత తొమ్మిది నెలల్లో రెండుసార్లు రాష్ట్రంలో పర్యటించారని, 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన తెలిపారు.

# లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను వెలికి తీయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు విచారణ జరిగింది. అనంతరం సుప్రీంకోర్టు లడ్డు విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వ్యవహారంలో నిజానిజాలు తేల్చేందుకుగాను... స్వతంత్ర దర్యాప్తు టీం ను ఏర్పాటు చేయాలని.. స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటుచేసి... తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ విషయంలో ఆధారాలను.. వెలికి తీయాలని స్పష్టం చేసింది. ఐదుగురు సభ్యులలో... ఇద్దరు సిబిఐ ఆఫీసర్లు ఉండాలని పేర్కొంది. అలాగే సిట్ నుంచి అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారాలు ఉండాలని తెలిపింది. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నుంచి కూడా ఒక నిపుణులు కచ్చితంగా ఉండాలని పేర్కొంది. మొత్తం ఐదుగురు సభ్యులతో ఈ సిట్ ఏర్పాటు కావాలని.. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇక ఈ విచారణ సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో.. మాత్రమే జరగాలని తెలిపింది. ఈ సిట్ విషయంలో ఎవరు జోక్యం చేసుకోకూడదు అని... స్పష్టమైన వ్యాఖ్యలు చేసింది. ఈ తిరుమల శ్రీవారి వ్యవహారం పొలిటికల్ డ్రామాగా మారాలని... తమ కోరుకోవడం లేదని సుప్రీంకోర్టు వెల్లడించడం గమనార్హం.రాజకీయంగా తిరుమలతిరుపతి లడ్డు విషయంలో వాఖ్యలు చేయొద్దు కూడా వెల్లడించింది సుప్రీం కోర్టు. ఇకతిరుమల శ్రీవారి లడ్డూ వివాద పిటీషన్ పై సుప్రీం కోర్టులో... టిటిడి తరఫున సిద్దార్థ లూద్రా, ఏపి ప్రభుత్వం తరఫున ముకుల్ రోత్గి వాదనలు వినిపించారు. టిటిడి మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించడం జరిగింది. సుబ్రహ్మణ్యస్వామి స్వయంగా తానే వాదనలు వినిపించారు. అయితే.. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై వైసీపీ సంబరపడిపోతుంది. కాగా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు.సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) ఏర్పాటు నిర్ణయాన్ని ఆయన అభినందించారు. ఈ మేరకు, చంద్రబాబు "ఎక్స్" (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై దర్యాప్తుకు సీబీఐ, ఏపీ పోలీసులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను స్వాగతిస్తున్నాను. సత్యమేవ జయతే. ఓం నమో వేంకటేశాయ" అని ట్వీట్ చేశారు. ఈ తీర్పు సత్యం , న్యాయాన్ని సమర్థించడంలో కీలకమైన అడుగు అని, అన్ని సంబంధిత పక్షాల సమర్థనంతో దర్యాప్తు జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాబుకు భయం లేదు.. భక్తి లేదు..

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** తిరుమల లడ్డు వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించిన సిట్ ను సుప్రీం కోర్టు రద్దు చేసి, ప్రత్యేక కమిటీ ద్వారా విచారణకు ఆదేశించిన నేపథ్యంలో.. మాజీ సీఎం జగన్ తాజాగా స్పందించారు. తాడేపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అబద్దాలు మాట్లాడే సీఎం చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్ విచారణను రద్దు చేసి, సిబిఐ విచారణకు ఆదేశించడాన్ని తాను స్వాగతిస్తున్నానన్నారు. టీటీడీ అనేది ఒక పెద్ద వ్యవస్థ అని, అక్కడ కల్తీ జరిగే అవకాశం ఉండదన్నారు. అన్నీ పరీక్షలు చేసిన అనంతరం ట్యాంకర్ల నెయ్యిని లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు. అలాగే సాక్షాత్తు టీటీడీ ఈవో లడ్డు తయారీకి కల్తీ నెయ్యిని ఉపయోగించలేదని ప్రకటించినా.. సీఎం హెూదాలో ఉన్న చంద్రబాబు అబద్దాన్ని నిజం చేసేందుకు విశ్వప్రయత్నం చేశారన్నారు. జూలై 6న వచ్చిన నెయ్యి ట్యాంకర్ లను వెనక్కు పంపడం జరిగిందని ఈవో ప్రకటించినా.. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నెయ్యి కల్తీ వ్యవహారాన్ని బాబు తెర మీదికి తెచ్చారన్నారు. తిరుమల ప్రతిష్టను, లడ్డు విశిష్టతను దెబ్బతీసేందుకు.. బాబు రాజకీయంగా ఈ వివాదాన్ని తెరమీదికి తెచ్చారన్నారు. సుప్రీం కోర్టు అక్షింతలు వేసినా.. టీడీపీ సోషల్ మీడియా ద్వారా తమ నేతలకు చుక్కెదురైందని ప్రచారం చేస్తున్నారన్నారు. దైవం అంటే బాబుకు భయం, భక్తి లేదని.. అదే ఉండి ఉంటే ఇప్పటికే ప్రజలకు క్షమాపణలు చెప్పేవారని తెలిపారు. కోట్ల మంది మనోభావాలు దెబ్బతీసేందుకు గ్లోబల్ ప్రచారంను టీడీపీ సాగించిందని తెలుపుతూ తాము ప్రధానికి లేఖ రాశామన్నారు. ఇప్పటికైనా బాబు బుద్ది మారాలని జగన్ అన్నారు.బాబు లాంటి పొలిటీషియన్ ఉండడం మన ఖర్మ అంటూ.. ఇలాంటి పొలిటీషియన్ రాకూడదన్నారు. లడ్డు విశిష్టతను తగ్గించేందుకు బాబు కుట్ర పన్నినట్లు తాను భావిస్తున్నానన్నారు. అలాగే 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న చంద్రబాబు.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. బాబు చెప్పిన అబద్దాలను ప్రజలు విశ్వసించే స్థాయిలో కూడా లేరన్నారు. పవన్ వారాహి సభ ద్వారా చేసిన కామెంట్స్ పై జగన్ మాట్లాడుతూ.. పవన్ కు సనాతన ధర్మం అంటే ఏ మేరకు తెలుసో నాకు అర్థం కావడం లేదన్నారు. తిరుమల పవిత్రతను బాబు దెబ్బతీస్తుంటే.. పవన్ సనాతన ధర్మం అంటూ వత్తాసు పలుకుతున్నారన్నారు. అలాగే రాజకీయ దుర్బుద్ది కోసం లడ్డు వివాదాన్ని తీసుకువస్తే.. పవన్ తప్పు తెలిసినా కూడా బాబుకు మద్దతు తెలిపి అభాసు పాలవుతున్నట్లు తెలిపారు.

## అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడి

(మొదటి పేజీ తరువాయి)

మరో నోటిఫికేషన్ జారీ చేయడం చెల్లదని పేర్కొంటూ జి దామోదర్‌రెడ్డితోపాటు వికారాబాద్, యాదాద్రి, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మరో అయిదుగురు ఈ పిటీషన్లను దాఖలు చేశారు. అంతేకాకుండా తాజాగా నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీలో తప్పులున్నాయని, వాటిని సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ పుల్లా కార్తీక్ గురువారం విచారణ చేపట్టారు. విచారణ సమయంలో ప్రభుత్వం తరపు న్యాయవాది కీలక విషయాలను ధర్మాసనానికి తెలియజేశారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షల కీపై అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని ఆయా సబ్జెక్ట్‌ల వారీగా నిపుణుల కమిటీకి పంపి, వారు ఆమోదించిన తర్వాతే ఫలితాలు విడుదల చేసినట్లు టీజీపీఎస్సీ హైకోర్టుకు నివేదించింది. మెయిన్స్ క్వాలిఫై అయిన వారికి త్వరలో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయని తెలిపింది. ఈ దశలో కోర్టులు జోక్యం చేసుకోరాదని, దీనివల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి, టీజీపీఎస్సీ తరపున ఎం రాంగోపాల్‌రావులు వాదనలు వినిపించారు. గ్రూప్ 1 పరీక్షలు రాసిన 3 లక్షల మంది నుంచి ప్రిలిమ్స్ కీపై భౌతికంగా 721, ఆన్‌లైన్ ద్వారా 6,470 అభ్యంతరాలు వచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు.

## నేడు హర్యానా పోలింగ్..

**హర్యానా,(క్రైమ్ మిర్రర్):** దేశంలో నేడు మరో రసవత్తర పోరుకు హర్యానా రాష్ట్రం సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో దేశ ప్రజల చూపు హర్యానాపై ఫోకస్ మళ్లింది. ఇక్కడ కాంగ్రెస్-బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఒకే విడతలో సెప్టెంబర్ 5(శనివారం) పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను తీసుకుని పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటున్నారు. ఇక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. హర్యానాలో కాంగ్రెస్-బీజేపీ పోటాపోటీగా ప్రచారం చేశాయి.

క్రైమ్ మిర్రర్

తెలంగాణ

శనివారం

5-10-2024





## సోయాకు ప్రభుత్వమే బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలి

### ఎంఎస్‌పీ ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎకరానికి 6 కిలోల సీలింగ్ లేకుండా పండిన మొత్తం సోయా పంటను ఎంఎస్‌పీ ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి పంటను మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలో మంత్రుల రివ్యూ మీటింగ్ ఉన్న విషయాన్ని ఈ రోజే తెలపడంతో మీటింగ్ వెళ్లలేని పరిస్థితి కల్పించారన్నారు. దీంతో సోయా కొనుగోలు పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి అనుకున్న డిమాండ్ లను మీడియా ద్వారా ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వమే సోయా పంట కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలన్న తన డిమాండ్‌ను గుర్తు చేశారు. తదనంతరం ప్రభుత్వం మొక్కుబడిగా మాత్రమే కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తే ప్రభుత్వం ఎకరానికి 6 క్వింటాళ్ల మట్టుకు మాత్రమే తీసుకుంటామంటుంది. మిగతా పంటను అమ్ముకోవాలంటే రైతులు మళ్లీ ప్రైవేట్ వ్యాపారుల చుట్టూ తిరిగి క్వింటాలుకు 4,300 రూపాయలకే అమ్ముకోవాలా? అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో 1,30,000 ఎకరాలలో సోయా పంట పండుతుంది (కామారెడ్డి 90 వేలు,నిజామాబాద్ 40 వేలు ఎకరాలు) మీడియా ద్వారా ప్రభుత్వానికి, జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులకు డిమాండ్ చేస్తున్న ..ఎకరానికి 6 కిలోల సీలింగ్ లేకుండా పండిన మొత్తం సోయాపంటను కొనుగోలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ధర కంటే అదనంగా 500 బోనస్ ఇచ్చి క్వింటాలుకు 5,392 రూపాయలు చెల్లించాలి. లేదంటే రైతుల పక్షాన పార్టీ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు

### బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం..

### కేసీఆర్‌ది నిర్మాణాత్మక ఆలోచన

### కాంగ్రెస్ పార్టీది కూలగొట్టే అరాచక పాలన

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట,(క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం..కేసీఆర్‌ది నిర్మాణాత్మక ఆలోచన, కాంగ్రెస్ పార్టీది కూలగొట్టే అరాచక పాలన అని సూర్యాపేట మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సభ్యత్వ బీమా, సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు ), ఎల్‌వోసీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇల్లు ఇస్తారని నమ్మి ఓట్లేస్తే ఉన్న ఇల్లు కూలగొట్టే పరిస్థితి దాపురించిందన్నారు. రైతు భరోసా లేదు, ఉన్న రైతుబంధు ఇస్తలేరు. అభివృద్ధి చేతకాకనే అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. హామీలను గలికొదిలేసి అభివృద్ధిని ఆటకెక్కించారు. ప్రజల సమస్యలు పట్టకపోగా.. వాళ్లే ఇబ్బందులకు గురిచేస్తున్నరు.. అభివృద్ధి చేసిందెవరో, ఆగం చేస్తున్నదెవరో ప్రజలంతా గమనిస్తున్నరు. హంస పాలను, నీళ్లను వేరు చేసినట్లు ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్టీ సభ్యత్వ బీమాతో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.



## నేడు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నేడు ఉ"9.00 గం"ల నుండి సా" 5.00 గం"ల వరకు గోదావరిఖని చౌరస్తానందు నిరసన దీక్ష సింగరేణి ఉద్యోగులకు 2023-2024 సంవత్సరంలో సంస్థ మొత్తంగా రూ.4,701 కోట్ల నికర లాభం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ పెట్టుబడులకు రూ.2.289 కోట్లు కేటాయించగా మిగిలిన రూ.2,412 కోట్లు. ఇందులో 33% అనగా రూ.796 కోట్లను కార్మికులకు బోనస్ గా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16.9% మాత్రమే 41,387 సింగరేణి కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందని తెలిపారు. 2022-2023 సంవత్సరంలో నికర మొత్తం లాభం రూ.2.222 కోట్ల లాభం రాగా ఇందులో 32% రూ.711 కోట్ల రూపాయలను బోనస్ గా ప్రకటించినారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌ"శ్రీ" కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు. మరియు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం. రాష్ట్ర అధ్యక్షులు గౌ"శ్రీ, మిర్యాల రాజి రెడ్డి గారు నిర్ణయంతో. 2023-2024 సంవత్సరంలో రూ.4.701 కోట్ల రూపాయల నుండి 33% ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని చౌరస్తాలోని భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయంతో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ"మిర్యాల రాజి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ . పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ . మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ . మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు , బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య. పెద్దపల్లి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ మరియు తెలంగాణ బొగ్గుగనీ కార్మిక సంఘం 11 డివిజన్లో సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు ఫిట్ కమిటీ నాయకులు టీబీజీకేస్ ముఖ్య నాయకులు సింగరేణి ఉద్యోగులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## తెలంగాణకు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భారీ విరాళం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వరద బాధితుల సహాయార్థం తెలంగాణ సీఎం సహాయ నిధికి బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూ.1,01,75,000 విరాళం అందించింది. అసోసియేషన్ ప్రతినిధులు నర్సింహారెడ్డి, సురేందర్ పాటు ఇతర ముఖ్యులు జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ ను కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం కార్యక్రమాలకు అండగా విరాళం అందించినందుకు వారిని సీఎం అభినందించారు.

## చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు

### సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.. సీఎం రేవంత్‌కు కేవీపీ లేఖసీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం అయన సీఎంకు లేఖ రాశారు. అజీజ్ నగర్‌లో తన బంధువుల పేరు మీద ఉన్న ఫామ్ హౌస్‌కు అధికారులను పంపించాలని కోరారు. 'ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో మా నిర్మాణం ఉంటే మార్క్ చేయించండి. మా సొంత ఖర్చులతో ఆ నిర్మాణాలను కూల్చి వేస్తామని మీకు హామీ ఇస్తున్నాను. చట్టం నుంచి నాకు ఎలాంటి మినహాయింపులు వద్దు.' అని కేవీపీ స్పష్టం చేశారు.

## జీడిమెట్లలో నకిలీ డాక్యుమెంట్ల ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ డాక్యుమెంట్ల తయారీ ముఠా గుట్టురట్టు అయ్యింది. ఓ కేసులో భాగంగా విచారణ చేపట్టిన జీడిమెట్ల పోలీసులు నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి భూములు కబ్జాలు చేస్తున్న ముఠా సభ్యులను పట్టుకున్నారు. ఏకంగా బతికున్న వారినే చనిపోయినట్లు మరీ పత్రాలు సృష్టించి అడ్డంగా భూములు కొల్లగొడుతున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డబ్బు ఆశ చూపి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను పోలీసులు కటకటాల వెనక్కి పంపించారు. నగరవ్యాప్తంగా ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్రమార్కులు వాటిని కబ్జా చేసేందుకు గద్దల్లా వాలిపోతున్నారు. తాజాగా అలాంటి ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ డాక్యుమెంట్ల దందా వ్యవహారాన్ని పోలీసులు ఛేదించారు. జీడిమెట్ల సుభాష్ నగర్‌లో తమ 200గజాల స్థలం కబ్జాకు గురైందంటూ సురేశ్ అనే బాధితుడు ఇటీవల జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పద్మాజారెడ్డి అనే మహిళ నకిలీ పత్రాలతో స్థలాన్ని కొట్టేసేందుకు పక్కా పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా కరుణాకర్ అనే వ్యక్తి ద్వారా నకిలీ పత్రాలు సృష్టించిందని తెలిపారు.నకిలీ పత్రాల తయారు చేసేందుకు రూ.3.5లక్షలకు కరుణాకర్ అనే వ్యక్తి పద్మాజారెడ్డితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. పథకం ప్రకారం తన ముఠాతో కలిసి కరుణాకర్ డాక్యుమెంట్లు తయారీ చేపట్టినట్లు వెల్లడించారు. భూ యజమాని సురేశ్ 1992లోనే చనిపోయినట్లు ఫేక్ డెత్ సర్టిఫికెట్, లీగల్ హెయిడ్ సర్టిఫికెట్ సృష్టించారని పేర్కొన్నారు. ఆధార్ సెంటర్‌లో పని చేసే హరీశ్ అనే వ్యక్తి సహాయంతో ల్యాండ్ ఓనర్ పేరుతో నకిలీ ఆధార్ తయారు చేయించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం వాటి సహాయంతో కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పద్మాజారెడ్డి తన చెల్లి పేరుతో 200గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా పూర్తి ఆధారాలతో ముఠా మొత్తాన్ని పట్టుకున్నట్లు వెల్లడించారు. నగరంలో ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని

# నా ఫామ్ హౌజ్ పక్కనే సబితా, పొంగులేటి ఫామ్ హౌజ్‌లు

### నా ఫామ్ హౌజ్ రూల్స్ ప్రకారం ఉంది

### రూల్ ప్రకారం లేదంటే నేనే దగ్గర ఉండి కూల్చివేస్తా

### తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సబితా ఇంద్రారెడ్డికి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇద్దరికి నా ఫామ్ హౌజ్ పక్కనే ఫామ్ హౌజ్ లు ఉన్నాయని తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. కేటీఆర్, హరీష్, సబితా ఇంద్రారెడ్డికి చెప్పేది ఒకటే.. నా ఫామ్ హౌజ్ రూల్స్ ప్రకారం ఉందన్నారు. రూల్ ప్రకారం లేదంటే నేనే దగ్గర ఉండి కూల్చివేస్తా అన్నారు. ప్రతీ సారి నా పేరు తీసుకుని విమర్శలు చేస్తున్నారు. నేను మంత్రిగా పని చేసిన.. భాద్యత ఉన్న వ్యక్తిని అని గుర్తు చేశారు. నిబంధనల మేరకే ఫామ్ హౌజ్ ఉందని అధికారులు నాకు నివేదిక ఇచ్చారన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో నా ఫామ్ హౌజ్ నిర్మాణం చేయలేదన్నారు. రింగ్ రోడ్డు మీద నుంచి చూస్తే గుట్టల మీద ఉంటది. నీళ్ళు ఉన్నట్లు కనిపిస్తోందని క్లారిటీ ఇచ్చారు. నా ఫామ్ హౌజ్ 20 ఏళ్ల క్రితం కట్టామన్నారు.111 జీవో సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదన్నారు. అధికారుల నుంచి నాకు ఎలాంటి నోటీసులు రాలేదన్నారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌజ్ కు పర్మిషన్ ఉందా? లేదా ? నాకు తెలియదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫామ్ ఉంటే కూల్చి వేయాల్సిందే అన్నారు. సబితా ఇంద్రారెడ్డికి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇద్దరికి నా ఫామ్ హౌజ్ పక్కనే ఫామ్ హౌజ్ లు ఉన్నాయని తెలిపారు. నిన్న తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్‌గా



పట్నం మహేందర్‌రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పట్నం మహేందర్‌రెడ్డి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కాగా తాను చీఫ్ విప్‌గా నియమించిన సందర్భంగా రేవంత్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశానని పట్నం స్పష్టంచేశారు. అంతేకాకుండా.. బొకే అందించి, శాలువాతో సన్మానించి, ఆయనకు ధన్యవాదాలు తెలియజేశానని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

## ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలపై వేటు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో పోలీసుల ప్రక్షాళన మొదలైంది. అక్రమ దాడులను దుర్వినియోగం చేస్తున్న పోలీసు అధికారులపై వేటు పడింది. మల్టీజోన్-2లోని తొమ్మిది జిల్లాల్లో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో విఫలమైన ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలను వీఆర్‌వోలుగా కొనసాగిస్తూ మల్టీజోన్-2 ఐజీపీ వి.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో పెట్టినవారిలో సంగారెడ్డి రూరల్, తాండూరు రూరల్, తాండూరు టౌన్ సీఐలతో పాటు వీపనగండ్ల, బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, ఉప్పునూతల, సంగారెడ్డి రూరల్, పెద్దేముల్, యాలాల్, తుంగతుర్తి, ఆత్మకూర్(ఎస్), పెన్‌పహాడ్, వాడపల్లి, హాలియా ఎస్ఐలుగా ఉన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న కొందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు ఐజీ తెలిపారు. త్వరలో వారిని లూప్‌లైన్‌కు బదిలీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఒక సీఐ, 14 మంది ఎస్సైలు బదిలీ అయిన సంగతి తెలిసిందే.ప్రధానంగా ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి గండి పడుతుంది. అదేవిధంగా వాగులు, నదీ ప్రాంతాల్లో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. అదేవిధంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ సీరియస్‌గా ఉన్నారని ఐజీ తెలిపారు. ఇప్పటికే నేరస్తులతో పనిచేసిన ఆదివాదేవిపల్లి, వేములపల్లి, నారత్‌పల్లి, చందూరు, మాదుగులపల్లి, తిప్పర్తి, చింతలపాలెం, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, అచ్చంపేట, బొంరాస్‌పేట, తండు ఆర్, చిన్నంబావి ఎస్సైలను ఐజీ బదిలీ చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఐజీ హెచ్చరించారు. దీనిపై ఇప్పటికే రహస్య విచారణ జరుగుతోందని తెలిపారు.

## అమాయకుడిని బెదిరించి భారీగా నగదు స్వాహా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ క్రైం పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వీరిలో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. మరోసారి భాగ్యనగరంలో ఓ బాధితుడు వీరి వలలో పడ్డాడు. వారు ఎక్కడి నుంచో ఫేక్ ఖాతాలు సృష్టించి అమాయకుడిని బెదిరించి భారీగా నగదును స్వాహా చేశారు. బాధితుడు మోసపోయానని గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు అసలు విషయం చెప్పాడు. పోలీసులకు మోసపోయిన విషయం చెప్పడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. వాట్సాప్ కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు బాధితుడిని మోసం చేశారు.. బాధితుడి దగ్గరి నుంచి పదికోట్ల అరవై లక్షల రూపాయలకు పైగా సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. హైదరాబాద్‌కు చెందిన వృద్ధుడు(73) తనకు ఎలాంటి సంతానం లేకపోవడంతో డబ్బునంతా బ్యాంకులో జమ చేసుకున్నాడు. అయితే ఈ ఏడాది జూలై 8న ఆ వృద్ధుడికి సైబర్ మోసగాళ్లు వాట్సాప్ కాల్ చేసి, ముంబైలో వృద్ధుడి పేరు మీద ఒక బ్యాంకు అకౌంట్ తెరిచారని, దాని మీద మనీలాండరింగ్ జరిగిందని బాధితుడిని భయపెట్టారు. అంతేకాకుండా వాట్సాప్‌లో ఈడీ, ఐటీ విభాగాల పేరిట కొన్ని లేఖలు కూడా పంపించారు.తనకు ఈ మనీలాండరింగ్‌కి సంబంధం లేకుండా చేయాలంటే తాము చెప్పినట్టు వినాలని వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు భయపెట్టారు. మనీలాండరింగ్‌కి తనకు సంబంధం లేదని తేలాలంటే ఆయన ఖాతాల్లోని నగదును, అలానే హిందూ వివాహచట్టం ప్రకారం తన భార్య పేరిట ఉన్న ఖాతాలోని డబ్బును కూడా తమకు పంపాలని సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు గురిచేశారు.. ఈ నేరంతో మీ డబ్బుకు సంబంధం లేదని మా దర్యాప్తులో తేలితే మూడే రోజుల్లో మీ డబ్బు తిరిగి ఇచ్చేస్తామని, అవసరమైతే మేమే కోర్టుకు హాజరవుతామని నమ్మించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే 3 నుంచి7 ఏళ్ల శిక్ష తప్పదని, లేకపోతే పోలీసులు అరెస్ట్ చేస్తారని వృద్ధుడిని భయపెట్టారు.

## కొండా సురేఖ ఆరోపణలపై రాహుల్ స్పందించాలి

### కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ డిమాండ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మంత్రి కొండాసురేఖ వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీతో పాటు ప్రభుత్వాన్ని ఇరకటాంలోకి నెట్టేసినట్లున్నాయి. సినీ సెలబ్రిటీలు సమంత-నాగచైతన్య విడాకుల వ్యవహారంపై మంత్రి అనవసరంగా నోరుపారేసుకున్నారు. తనకు ఏమాత్రం సంబంధంలేని విషయాలపై కొండా సురేఖ పదేపదే ఆరోపణలు చేయటంతో ప్రతిపక్షపార్టీలకు కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వంపై దాడిచేయటానికి అస్త్రాలు ఇచ్చినట్లయ్యింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను టార్గెట్ చేయాలని అనుకున్న మంత్రి చివరకు రాజకీయాలతో ఎలాంటి సంబంధంలేని అక్కినేని కుటుంబం, సమంతపై తీవ్రమైన ఆరోపణలు చేసి రోడ్డుమీదకు లాగేశారు. బీజేపీ నేత, కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ ట్విట్టర్ వేదికగా రాహుల్ గాంధీకి వేసిన ప్రశ్నే నిదర్శనం. వైష్ణవ్ మంత్ర కొండా సురేఖ ఆరోపణలపై స్పందించాలని రాహుల్ ను డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనమని కేంద్రమంత్రి మండిపడ్డారు. సినీ పరిశ్రమను కాంగ్రెస్ ఏ విధంగా చూపించే ప్రయత్నాలు చేస్తోందో అర్థమవుతోందని వైష్ణవ్ అన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్

4
శనివారం
5-10-2024

## ఎడిటోరియల్

రాజ కుటుంబాలు మాత్రం రాజ్యాలు పోయినా రాజ్యాధికారాన్ని మాత్రం వదులుకోవడం లేదు. ఒకప్పుడు వారసత్వంగా అధికారాన్ని పొందిన ఆకుటుంబాలు, ఇప్పుడు ప్రజల ఓట్లతో గెలుపొంది పరిమిత సామ్రాజ్యాన్ని పరిపాలించాలని చూస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో రాజ కుటుంబాలు ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది, పదవులు అనుభవించాయి. ఉత్తరం నుండి దక్షిణం వరకు, తూర్పు నుండి పడమర వరకు 2024 లోక్‌సభ ఎన్నికలలో రాజ కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ ఇష్టమైన పార్టీగా మారింది. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ తరపున ఏకంగా 12 రాజ కుటుంబాలు పోటీలో నిలిచాయి. వీరిలో 5 రాజ కుటుంబాలకు చెందినవారు తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేస్తుండగా, మరో 7 రాజ కుటుంబాలు తమ ప్రజాస్వామ్య రాజకీయాలను కొనసాగిస్తూ ఎన్నికల బరిలో నిలిచాయి. .లోక్‌సభలోనే కాదు.. రాజకుటుంబాలకు చెందిన ముగ్గురు నేతలు బీజేపీ తరపున ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. నిజానికి రాజకుటుంబాలకు

## ప్రజాస్వామ్యంలోకి....రాజకుటుంబాలు

చెందిన నేతలు ఐదుగురు ఉన్నప్పటికీ, వారిలో ఇద్దరి పదవీకాలం ఈ మధ్యనే పూర్తయింది. వారిలో కొందరు పార్టీ మారి బీజేపీలో చేరగా, మరికొందరు తొలిసారి ఎంపీలు అయ్యారు. ప్రస్తుతం బీజేపీ రాజ్యసభ టీమ్‌లో ముగ్గురు మహారాజులు ఉన్నారు. గ్వాలియర్ మహారాజా జ్యోతిరాదిత్య సింధియాతో పాటు మణిపూర్ రాజు లిషెంబా సనజౌబా ఒకరు. సింధియా కుటుంబానికి భారతీయ జనతా పార్టీ కంటే ముందు ఉన్న జనసంఘ్‌తో కూడా సుదీర్ఘ అనుబంధం ఉంది. మణిపూర్ సనాజౌబాకు రాజకీయాలలో ఎటువంటి అనుభవం లేకపోగా.. బీజేపీ అభ్యర్థనపై నేరుగా పెద్దల సభకు వచ్చారురాజ్యసభలోని రాజకుటుంబానికి చెందిన 3వ నేత శివాజీ మహారాజ్ వారసుడు ఉదయ రాజే భోసలే. ఈ మధ్యనే పదవీకాలం పూర్తిచేసుకున్న రాజ కుటుంబీకుల్లో దుంగార్‌పూర్ రాజ కుటుంబానికి చెందిన హర్షవర్ధన్ సింగ్ ఒకరు. ఆయన ప్రముఖ క్రికెట్ అడ్మినిస్ట్రేటర్ రాజ్ సింగ్ దుంగార్పూర్ మేనల్లుడు. మరొకరు కొల్హాపూర్‌లో శివాజీ మహారాజ్ వారసుడు శంభాజీ రాజే. మరాఠా ఉద్యమానికి ముఖంగా మారిన శంభాజీ తొలిసారిగా రాజ్యసభ సభ్యుడు అయ్యారు. ఈ ఇద్దరి పదవీకాలం పూర్తి కావడంతో రాజ్యసభలో మిగిలిన రాజకుటుంబీకుల్లో జ్యోతిరాదిత్య సింధియా, లిషెంబా సనజౌబా, ఉదయరాజె భోసలే మిగిలారు. వీరిలో మణిపూర్ రాజకుటుంబీకులు సనజౌబా మినహా మిగతా ఇద్దరు లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచారు కాబట్టి అక్కడ గెలిస్తే ఇక్కడ పదవిని వదులుకోవాల్సి వస్తుంది. అప్పుడు సనజౌబా ఒక్కరే రాజ్యసభలో రాజకుటుంబీకుడిగా మిగిలిపోతారు. కర్ణాటకలోని మైసూర్ రాజు నుంచి త్రిపుర రాజ కుటుంబంలోని రాణి వరకు బీజేపీ విడుదల చేసిన అభ్యర్థుల జాబితాల్లో అనేక మంది చోటు సంపాదించుకున్నారు. దేశ రాజకీయాల్లో రాజకుటుంబాల ఆధిపత్యం కొత్త విషయం కానప్పటికీ, తమ చరిత్ర, కీర్తిని గుర్తించి ఎవరు గౌరవప్రదమైన పదవులు ఇస్తే ఆ పార్టీ వైపు రాజ కుటుంబాలు మొగ్గుచూపుతూ వచ్చాయి. నిన్నమొన్నటి వరకు కాంగ్రెస్ లేదా ఇతర రాజకీయ పార్టీలను ఇష్టపడ్డ రాజ కుటుంబాలు, మారిన పరిస్థితుల్లో టిక్కెట్ కోసం కమలదళం వెనుక క్యూ కడుతున్నాయి. దక్షిణాదిన మైసూరు రాజ కుటుంబానికి ఎంతో చరిత్ర ఉంది. మార్చి 13న విడుదల చేసిన బీజేపీ అభ్యర్థుల జాబితాలో మైసూర్ లోక్‌సభ స్థానానికి సిట్టింగ్ ఎంపీ ప్రతాప్ సింహ టిక్కెట్‌ను రద్దు చేసింది. ఆ స్థానంలో పార్టీ మైసూర్ రాజకుటుంబానికి చెందిన యదువీర్ కృష్ణదత్ చామరాజ వడియార్‌ను రంగంలోకి దించింది. యదువీర్ కంటే ముందు ఆయన తాత శ్రీకంఠదత్త నరసింహరాజ వడియార్ రాజకీయాల్లో ఉన్నారు. కాకపోతే 1999 వరకు మైసూర్ స్థానం నుంచి ఆయన నాలుగుసార్లు కాంగ్రెస్ ఎంపీగా కొనసాగారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొని రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు అదే కుటుంబం నుంచి యదువీర్ కాషాయ జెండా పట్టుకుని బరిలోకి దిగారు. బీజేపీ విడుదల చేసిన జాబితాలో త్రిపుర తూర్పు లోక్‌సభ స్థానం నుంచి కీర్తి సింగ్ దేవ్ వర్మ పేరును బీజేపీ ప్రకటించింది. అక్కడ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రేవతికి పార్టీ టికెట్ నిరాకరించింది. కీర్తి వర్మ మాణిక్య రాజ కుటుంబానికి చెందిన యువ రాణి. ఆమె తిప్ర మోతా పార్టీ నేత ప్రద్యోత్ దేవ్ వర్మకు సోదరి. తిప్ర మోత పార్టీ ఇటీవల ఎన్డీఏ కూటమిలో చేరి ఇప్పుడు త్రిపుర రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన విషయం తెలిసిందేఈ క్రమంలో మూడో పేరు మాళవిక కేశరి దేవ్. బీజేపీ ఒడిశాలో మాళవిక కేశరీ దేవ్‌ను బరిలోకి దింపింది. ఆమె కలహండి రాజకుటుంబానికి చెందిన వ్యక్తి. మాళవిక బిజూ జనతా దళ్ మాజీ ఎంపీ అర్కా కేశరి దేవ్ భార్య. 2023లో వీరిద్దరూ బీజేపీలో చేరారు. రాజ కుటుంబాల నుంచి పోటీలో ఉన్నవారిలో 4వ పేరు రాజ్‌సమంద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మహిమా కుమారి విశ్వరాజ్ సింగ్ మేవార్. మేవార్ రాజకుటుంబానికి చెందిన విశ్వరాజ్ సింగ్ భార్య మహిమ. ఈసారి విశ్వరాజ్ సింగ్ రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. నాథ్‌ద్వారా అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యారు. ఇప్పుడు రాజ్‌పుత్‌ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న రాజ్‌సమంద్ స్థానం నుంచి పార్టీ ఆయన భార్య మహిమకు టిక్కెట్ ఇచ్చింది. రాజ కుటుంబాలకు చెందిన 5వ అభ్యర్థిగా బెంగాల్‌లో రాజమాత అమృత రాయ్‌ను చూడవచ్చు. పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ లోక్‌సభ స్థానం నుంచి తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రాపై బీజేపీ రాజమాతా అమృతా రాయ్‌ను పోటీకి నిలబెట్టింది. రాయ్ కృష్ణనగర్ రాజకుటుంబానికి చెందిన నేత. ఆ ప్రాంతంలో రాజమాత అని సంబోధిస్తారు. రాజకుటుంబాల నుంచి తొలిసారి బరిలోకి దిగిన ఈ ఐదుగురు అభ్యర్థులే కాకుండా, ఇప్పటికే ఎన్నికల రాజకీయాల్లో ఉన్న కొందరు రాజ కుటుంబాల అభ్యర్థులు ఈసారి బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారు. వీరిలో సతారా, పాటియాలా, గ్వాలియర్, బోలంగీర్, ఝలావర్ రాజ కుటుంబాల వారసులు ఉన్నారు. ఛత్రపతి శివాజీ వారసుడు, ప్రస్తుతం బీజేపీ రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఉదయరాజే భోసలే ఈసారి సతారా లోక్‌సభ స్థానం నుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధపడ్డారు. 2019లో ఉదయ్ భోసలే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఔఅఖ) టికెట్‌పై గెలిచారు. ఆ తర్వాత బీజేపీలో చేరేందుకు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ పరిస్థితుల్లో పార్టీ ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది.

## హైడ్రా దూకుడు..విపక్షాల విమర్శలు!

**హైడ్రా దాడులతో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు లోలోపల ఆనందంగా ఉన్నాయి. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి.**



ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు గతంలో ఆక్రమణలపై కెసిఆర్ సిఎంగా ఉండగా మాట్లాడిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలు గా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది మొత్తం క్లియర్ చేయబోతున్నారు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. కూల్చివేతలకు ముహూర్తం ఖరారు చేసు కుంది. మూసీలో ఆక్రమణలపై మార్కింగ్ చేసేస్తున్నారు. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి ఉన్న పళంగా వారిని తరిమేయకుండా.. పేదకు ఇళ్లు ఇస్తున్నారు. ఇప్పటికే నిర్మితమైన పదిహేను వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపోతే ఇప్పుడు సోషల్ మీడియా లో కూల్చివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం అంతా ఇంతా కాదు. అంతా నేరుగా రేవంత్ రెడ్డినే విమర్శిస్తున్నారు. ఆయనే మా ఇళ్లను కూలగొడు తున్నారని చెబుతున్నారు. మూసీ ఆక్రమణదారుల్లో కొంత మంది అలాగే చెబుతున్నారు. ఇదే అదనుగా ఇక ప్రజలు తిరగబడటమే మిగిలిందన్నట్లు బీఆర్ఎస్ నేతల ప్రచారం ఉంటోంది. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు. తాను తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. అందుకే ఆయన తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని లెక్క చేయకుండా పని చేసుకుంటూ పోతున్నారు. ఏదైనా పని ప్రారంభించి నప్పుడు సాఫీగా సాగిపోతే ఆ పనికి లేదా ఆ పని ద్వారా వచ్చే విజయానికి పెద్దగా గుర్తింపు ఉండదు. ఎంతో పోరాటం ద్వారా సాధించే విజయమే గుర్తుండిపోతుంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ ను తాను అనుకున్నట్లుగా తీర్చిదిద్దడానికి మొదట్లో వ్యతిరేకత కనిపించినా.. తరవాత ప్రజలు అర్థం చేసుకుంటారని గట్టిగా నమ్ముతున్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. మళ్లీ ప్రజా తీర్పునకు వెళ్లే సరికి ఈ ఫలితాలు కనిపిస్తాయని ప్రజలు ఆశీర్వదిస్తారని

రేవంత్ రెడ్డి నమ్ముతున్నట్లుగా ఉంది. నాలుగేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. కానీ ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో కూల్చివేతల్ని వ్యతిరేకిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పు చేస్తోందని అంటోంది. హైడ్రా బాధితులకు అండగా ఉంటామని చెబుతోంది. ఇది ద్వంద్వ నీతి కాక మరోటి కాదు. కేవలం రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు. హైడ్రా ఇప్పటికీ నివాసం ఉన్న ప్రాంతాలను కూలగొట్టడం లేదని.. వారికి సమయం ఇస్తామని చెబుతోంది. కొత్తగా నిర్మాణంలో ఉన్నవాటిని మాత్రం వదిలి పెట్టేది లేదని చెబుతోంది. గత పదేళ్ల కాలంలో చెరువులు, ప్రభుత్వ భూములు విపరీతంగా కబ్జా అయ్యాయి. ఇటీవల కిష్టారెడ్డిపేటలో కూల్చివేసిన ఇళ్లు ఉన్నది ప్రభుత్వ భూమే. అలా వదిలేస్తే కబ్జా దారులకు వదిలేసినట్లవుతుంది. ఆ ధైర్యంతో వారు మరిన్ని కబ్జాలు చేస్తారు. ప్రభుత్వ భూములని తెలిసి కూడా చాలా మంది కొనుగోలు చేశారని ... మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తే తమ జోలికి రారన్నది వారి ధైర్యమని అనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మారడంతో మొత్తం సీన్ మారిపోయింది. మొన్నటి వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు అంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. కానీ దీనిని రాజకీయంగ ఆరాజేయాలని బిఆర్ఎస్, బిజెపిలు చూస్తున్నాయి.

(ఆధ్యాత్మిక చింతన)



## ఎప్పటిపని అప్పుడే చేయాలి !

**ప**నిని వాయిదా వేయడం సరికాదు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పని చేయడానికి కార్యాచరణ కూడ ఆముఖ్యమే. రేపటి పనిని నేడు, నేటి పనిని ఇప్పుడే చేయాలని కార్యదీక్ష కలవాళ్లు అనుకుంటారు. అలా చెయ్యడానికి పూనుకొంటారు. అప్పుడే పనులవేగం పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయడానికి వీలవుతుంది. మన జీవితకాలంలో ఏమి సాధించామన్నదే జీవన సాఫల్య గణనలోకి వస్తుంది. అంతేతప్ప, ఎన్నాళ్లు జీవించామనేది లెక్కలోకి రాదు. సమయం విలువ తెలిసినవారు క్షణమైనా వ్యర్థం చెయ్యరు. ప్రతి క్షణాన్నీ ఎలా సద్వినియోగం చెయ్యాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. తాము ఎంచుకున్న రంగంలో మానసికంగా, భౌతికంగా నిమగ్నులై ఉంటారు. ఒక రచయిత, కవి, చిత్రకారుడు భౌతికంగా చేసే కృషి కన్నా ఎన్నో రెట్లు మానసికంగా చేసే భావనాత్మక కృషి ఉంటుంది. నిద్రలో మనసులో మథనం జరుగుతూనే ఉంటుంది. వాటిని చెదిరిపోకుండా పదిలపరచుకోగలిగితే అద్భుత సృజనలుగా ఆవిష్కృతమవుతాయి. బ్రహ్మ సృష్టికర్త అయితే కళాకారుడు, కవి సృజనకారులు. అయితే, దేనికైనా ప్రాతిపదిక పవిత్రంగా ఉండాలి. భావ ప్రసారంలో స్పష్టత ఉండాలి. అప్పుడే అది ఆశించిన ప్రయోజనాన్ని పొందుతుంది.

## వంటింట్లో నూనెల మంట

**పం**డుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 130 రూపాయలకు చేరింది. రిటైల్‌గా వెల్లుల్లి 450 కిలో అమ్ముతున్నారు. ఉల్లి 70పైనే అమ్ముతున్నారు. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.176 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. కేంద్ర వినియోగదార్ల వ్యవహారాల శాఖకు చెందిన ధరల పర్యవేక్షణ విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. నెల క్రితం, 25 ఆగస్టు 2024న లీటరు ఆవాల నూనె రూ.139.19 కి లభించగా, ఇప్పుడు రూ.151.85 కి అందుబాటులో ఉంది. లీటరు ఆవనూనె దిల్లీలో రూ.165, ముంబయిలో రూ.183, కోల్‌కతాలో రూ.181, చెన్నైలో రూ.167 పలుకుతోంది. సాధారణంగా, దక్షిణ భారతదేశంలో వంటనూనెలుగా ఉపయోగించే పొద్దుతిరుగుడు పువ్వుల నూనె, పామాయిల్, సోయా ఆయిల్ రేట్లు కూడా పెరిగాయి. నెల రోజుల క్రితం, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రేటు రూ.119.38 గా ఉండగా, ప్రస్తుతం లీటరు రూ.129.88 కి లభిస్తోంది. నెల క్రితం లీటరు రూ.98.28 గా ఉన్న పామాయిల్ ఇప్పుడు లీటరుకు రూ.112.2 కి చేరింది. సోయా ఆయిల్ ధరలు కూడా నెల రోజుల్లో లీటరుకు రూ.117.45 నుంచి రూ.127.62 కి పెరిగింది. వెజిటబుల్ ఆయిల్ ధర లీటరుకు రూ.122.04 నుంచి రూ.129.04 కి ఎగబాకింది. డిబుల్ ఆయిల్‌ల దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని 0 నుంచి 20 శాతానికి; ర్గి÷న్డ్ ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిపై సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 5-10-2024


# ప్రతి సభ్యుడి సమస్య పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి

## సభ్యుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం

### తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

### అధ్యక్షులు కే. శ్రీనివాసులు



**క్రైమ్ మిర్రర్,రంగారెడ్డి :** తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతి సభ్యుడు తమ, తమ సమస్యలను తమ కార్యవర్గం దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కే శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నాడు నూతన కార్యవర్గం ఎన్నిక ను నిర్వహించారు. తెలంగాణ కేంద్ర గెజిటెడ్ అధికారుల సంఘం ఆదేశానుసారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక కొరకు తేదీ 23.9.2024 నాడు నోటిఫికేషన్ విడుదల చేశారు. శుక్రవారం ప్రధాన ఎన్నికల అధికారి శ్యామ్, ఉప ఎన్నికల అధికారి డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో కార్యవర్గాన్ని అధ్యక్షులుగా కె. శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్ రామాంజనేయులు, జనరల్ సెక్రెటరీగా,శ్రీ సునీల్ రాజ్, కోశాధికారి శ్రీ నామాల శ్రీనివాస్, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఎన్నిక ధ్రువపత్రాలను అందుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కే శ్రీనివాసులు మాట్లాడుతూ సంఘంలోని ప్రతి సభ్యుడు వారి వారి సమస్యలను నేరుగా మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సమస్యలను సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు, రాష్ట్ర నాయకత్వానికికృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర సంఘం ఆదేశాల మేరకు సమస్యలపై పోరాడడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన హక్కుల గురించి పోరాడేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఉద్యోగస్తుల న్యాయమైన కోరికలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామనితెలిపారు. జిల్లాల వారీగా సంఘాలను బలోపేతం చేసి ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కలిముద్దీన్ హైమద్ , రంగారెడ్డి జిల్లా టిజిఓ అధ్యక్షులు రామారావు , సిద్దిపేట జిల్లా టిజిఓ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి రాష్ట్రంలో వివిధ జిల్లాలలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ గజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో క్యాన్సర్ ఆస్పత్రి అవసరం

### మట్టిమనిషి పాండురంగారావు



**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా మిర్యాలగూడ పేరు గాంచింది. అయితే, ఈ అభివృద్ధికి కొద్దిపాటి పరిణామాలు కూడా ఉన్నాయి. మిర్యాలగూడ పరిసరాల్లో సిమెంట్ పరిశ్రమలు, క్రొమైట్ వ్యర్థాలు, అధిక రసాయనాల వినియోగం వంటి అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు విజృంభిస్తున్నాయి.ప్రస్తుతం మిర్యాలగూడ ప్రాంతంలో వేలాది మంది క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు, వందల మంది మరణిస్తున్నారు. దీనికి ముఖ్య కారణం, ఈ ప్రాంతంలో సరైన వైద్యం అందుబాటులో లేకపోవడమే. హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వెళ్లి చికిత్స పొందే ఆర్థిక స్థోమతలేని వర్గాలకు, ఇది మరణ శాపంగా మారింది.ఈ నేపథ్యంలో, ప్రజారోగ్యం కాపాడడానికి మిర్యాలగూడలో తక్షణమే ఒక ప్రధాన క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని మట్టిమనిషి పాండురంగారావు విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఖబ్జా అవుతున్నాయని, వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని ఆసుపత్రి నిర్మాణానికి ఉపయోగించాలని సూచించారు.ఈ మేరకు పాండురంగారావు, శాశనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకుమార్రెడ్డి, లోకసభ సభ్యులు కూందురు రఘువీరరెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహా తదితర అధికారులకు వినతిపత్రాలను పంపించారు.సమావేశంలో పూసపాటి గోపి, దారం లింగరాజు, జానీ, ఇంద్రపల్లి మహేష్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### డీఎస్పీ రాజశేఖర్ రాజు సూచనలు





**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: :** ఆటో రిక్షా డ్రైవర్లు, ఓనర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపోలో పోలీస్, ఆర్టీసీ సంయుక్త ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఆటోలను నడపాలని సూచించారు. రోడ్లపై, బస్ స్టాండ్ ప్రాంతాల్లో ఎక్కడ పడితే అక్కడ ఆటోలను ఆపకుండా, సరైన స్థలాల్లోనే ఆపాలని కోరారు.అదనంగా, బస్ స్టాండ్ లోపల ఆటోలను నిర్బంధంగా ఆపకుండా, మధ్య గేట్ వద్ద మాత్రమే ప్రయాణికుల కోసం నిలిపి ఉంచాలని చెప్పారు. ఆటోల్లో అతిగా ప్రయాణికులను ఎక్కించకుండా, గరిష్ట లోడ్ పరిమితిని పాటించాలని హెచ్చరించారు. ఆటోల్లో శబ్ద కాలుష్యం చేసే సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించకూడదని స్పష్టం చేశారు.నిబంధనలను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రాజశేఖర్ రాజు హెచ్చరించారు.కార్యక్రమంలో వన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు కోట కరుణాకర్, పి. నాగార్జున, టూ టౌన్ ఎస్ఐ రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు, మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ జి. రాంమోహన్రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) డి. భారతిబాయి, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యాదగిరి, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ జానకిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాలలో ఇంత దారుణమా....?

### రావిర్యాల గ్రామ ప్రజలు ఎం పాపం చేసారు....?

### గ్రామ ప్రజలు త్రాగే బోరులో బండరాళ్లు వేసిన దుండగులు

### ఇంతదారుణానికి ఒడిగాట్టినది ఎవరు....?

### బోరు బావిని పరిశీలించిన కావున్సిలర్లు,బీజేపీ నాయకులు బరిగేల రాజుగౌడ్



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో గ్రామపంచాయితీ ఉన్నప్పుడు 2017 లొ ఆర్ సి ఐ (డిఫెన్స్ )వారి సౌజన్యంతో ఫిల్టర్ వాటర్ గ్రామప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడానికి గ్రామ రెవెన్యూ కార్యాలయం సమీపంలో బోరువేసి వాటర్ ఫిల్టర్ ని ఏర్పాటు చేసారు. రావిర్యాల గ్రామానికి చెందిన మునుగని నవీన్ కుమార్ కు 10 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ పై అప్పటి గ్రామపంచాయితీ నవీన్ కు అప్పగించినది. డిఫెన్స్ వారి సౌజన్యంతో నవీన్ కుమార్ నడిపిస్తున్నాడు.గత కొన్ని రోజులక్రితం బోరు మోటర్ పడవడంతో రిపేరు చేయించడానికి బోర్ మెకానిక్ పైపులని తీసివేసి బోరుమోటర్ బాగుచేసి తిరిగి బోరుబావిలో అమర్చుదామంటే బోరు బావిలో గుర్తు తెలియని వ్యక్తులు అందులో గణేటు రాళ్లను బోరుబావిలో నింపివేశారు. అదిచూసిన వెంటనే స్థానిక కావున్సిల్లర్లకు, చేర్మెన్ కు ఫిర్యాదు చేయాగ వెంటనే స్పందించి గ్రామ ప్రజలు త్రాగడానికి వేసిన బోరుబావిలో రాళ్లు వేసిన వారిని గుర్తించి వారికీ తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని తెలియజేస్తూ.ప్రజలకు అవసరమాయ్యే పరికరాలను ఎవరైనా దుర్వినియోగం చేస్తే వారిపై కఠిన చేర్యలు తప్పవని ఇచ్చరించారు.



# దేశంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది

### ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు



**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో బీజేపీ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమ ముఖ్య అతిథిగా పాల్గొన్న అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద పార్టీగా అత్యంత ప్రజాదరణ పొందిన పార్టీగా బీజేపీ అవతరించిందని అన్నారు నియోజకవర్గంలో ప్రజలందరూ బీజేపీ సభ్యత్వ నమోదుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యం మాజీ అసెంబ్లీ కన్వీనర్ సీనియర్ నాయకులు కస్తూరి సత్యం మండల ఉపాధ్యక్షులు భీమా మహేష్ బూత్ అధ్యక్షులు దాసరి మల్లయ్య బండారు నరేష్ వనపర్తి రాజేందర్ బీజేపీ సీనియర్ నాయకులు ఐటీ సెల్ కన్వీనర్ గాజుల శ్రీధర్ రంగు ప్రేమ్ శివాజీ దళిత మోర్చ నాయకులు మోరపల్లి బాలయ్య యువ మోర్చ ప్రధాన కార్యదర్శి లక్కకుల రవి సీనియర్ నాయకులు వినోద్ బండారి శ్రీనివాస్ కళ్లెం మల్లేష్ లంబ మహేష్ తదితరులు పాల్గొన్నారు



# ఆఫీస్ స్పేస్ మార్కెట్లో హైదరాబాద్ జోరు

న్యూఢిల్లీ: కార్యాలయ వసతులకు (ఆఫీస్ స్పేస్) డిమాండ్ బలంగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా ఆరు ప్రముఖ పట్టణాల్లో జూలై%-%సెప్టెంబర్ మధ్య 17.3 మిలియన్ చదరపు అడుగుల (ఎస్ఎఫ్టీ) స్థూల లీజింగ్ నమోదైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో లీజింగ్ పరిమాణం 13.2 మిలియన్ ఎస్ఎఫ్టీ కంటే 31 శాతం పెరిగినట్టు కొలియర్స్ ఇండియా విడుదల చేసిన డేటా స్పష్టం చేసింది. బెంగళూరు, హైదరాబాద్ మార్కెట్లలోనే సగం మేర లీజింగ్ నమోదు కావడం గమనార్హం.

**పట్టణాల వారీగా లీజింగ్**

- హైదరాబాద్ మార్కెట్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ సెప్టెంబర్ క్వార్టర్‌లో 16 శాతం పెరిగి రూ.2.9 మిలియన్ ఎస్ఎఫ్టీగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో స్థూల లీజింగ్ 2.5 మిలియన్ ఎస్ఎఫ్టీగా ఉంది.
- బెంగళూరులో 6.3 మిలియన్ ఎస్ఎఫ్టీ లీజింగ్ జరిగింది. ఒక త్రైమాసికం వారీగా అత్యధిక లీజింగ్ ఇదే కావడం గమనించొచ్చు. క్రితం ఏడాది ఇదే కాలంలో లీజింగ్ 3.4 మిలియన్ ఎస్ఎఫ్టీతో పోల్చితే 85 శాతం పెరిగింది.
- పుణెలో స్థూల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 2.6 మిలియన్ ఎ స్ఎఫ్టీగా ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఒ క మిలియన్ ఎస్ఎఫ్టీ లీజింగ్ నమోదైంది.
- ముంబైలో 1.7 మిలియన్, చెన్నైలో 1.4 మిలియన్ ఎస్ఎఫ్టీ చొప్పున స్థూల లీజింగ్ జరిగింది.
- ఢిల్లీ ఎన్సీఆర్ మార్కెట్లో ఆఫీస్ లీజింగ్ క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 25%పెరిగి 2.4 మిలి యన్ ఎస్ఎఫ్టీకి చేరుకుంది. స్థూల లీజింగ్‌లో రెన్యువల్స్, ఆసక్తి వ్యక్తీకరణ లావాదేవీలను కలపలేదు.

**టెక్నాలజీ రంగం నుంచి డిమాండ్**

- జూలై %-%సెప్టెంబర్ కాలంలో నమోదైన స్థూల లీజింగ్‌లో 25 శాతం మేర టెక్నాలజీ రంగం నుంచే ఉన్నట్టు కొలియర్స్ ఇండియా డేటా తెలియజేసింది. ఆ తర్వాత బీఎఫ్ఎస్ఐ కంపెనీలు, ఫ్లెక్స్ స్పేస్ ఆపరేటర్ల నుంచి లీజ్ ఒప్పందాలు అధికంగా జరిగాయి. "గడిచిన 2%-%3 ఏళ్లలో వివిధ రంగాలు, విభిన్న మార్కెట్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. లీజింగ్ మార్కెట్ ఏటేటా కొత్త గరిష్టాలకు చేరుకుంటోంది. 2024లోనూ అధిక డిమాండ్, సరఫరా కనిపిస్తోంది"అని కొలియర్స్ ఇండియా ఆఫీస్ సర్వీసెస్ ఎండీ అర్పితా మల్హోత్రా తెలిపారు.
- హైదరాబాద్, బెంగళూరు, ముంబై మార్కెట్లలో ఈ ఏడాది మొదటి మూడు త్రైమాసికాల్లో (జనవరి%-%సెప్టెంబర్) ఆఫీస్ స్పేస్ డిమాండ్ 2023 మొత్తం డిమాండ్‌ను అధిగమించినట్టు చెప్పారు. సెప్టెంబర్ క్వార్టర్‌లో లీజు లావాదేవీల్లో రూ.లక్ష ఎస్ఎఫ్టీకి మించినవే 65 శాతంగా ఉన్నట్టు తెలిపారు.



# హడలెత్తిస్తున్న ఇంటి అద్దె!.. నెలకు ఇన్ని లక్షలా..

భారతదేశంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ బాగా పుంజుకుంటోంది. ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో భూములు, అపార్ట్‌మెంట్ల ధరలు భారీగా ఉన్నాయి. అపార్ట్‌మెంట్స్ అద్దెలు కూడా ఈ నగరాల్లో అమాంతం పెరిగిపోతున్నాయి. ఇటీవల దీనికి సంబందించిన ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జైపూర్‌కు చెందిన ఉత్కర్ష్ గుప్తా.. తన ఎక్స్ ఖాతాలో కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ ముంబైలో మాత్రమే ఇలాంటివి సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఇందులో 2 బీహెచ్‌కే హౌస్ అద్దె నెలకు రూ.1.35 లక్షలు. దీనికోసం రూ.400000 డిపాజిట్ చేయాలి అని ఉండటం చూడవచ్చు. ఇక్కడ గమనించదగ్గ మరో విషయం ఏమిటంటే.. వాషింగ్ మెషీన్ టాయిలెట్ గదిలోనే ఉండటం చూడవచ్చు. ప్రస్తుతం ఈ పోటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. పలువురు నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. ఒకరు ఇది బ్రిలియంట్ ఐడియా అని చెబుతుంటే.. మరొకరు ఇది బాత్‌రూమేనా అని అంటున్నారు. మరికొందరు దాని అద్దె కూడా చాలా ఎక్కువని చెబుతున్నారు. మొత్తానికి దీన్ని చూస్తే ముంబైలో అద్దెలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

# బంగారం, వెండికి పండుగ డిమాండ్



న్యూఢిల్లీ: బంగారం, వెండి ధరలకు పండుగల డిమాండ్ తోడయ్యింది. ఢిల్లీలో పూర్తి స్వచ్ఛత 10 గ్రాముల ధర రూ.200 పెరిగి ఆల్‌టైమ్ గరిష్ట స్థాయి రూ.78,300కు చేరింది. స్టాకిస్టులు, రిటైల్ కస్టమర్ల నుంచి పసిడికి డిమాండ్ పటిష్టంగా ఉన్నట్లు ఆల్ ఇండియా సఫారా అసోసియేషన్ పేర్కొంది. ఇక వెండి విషయానికి వస్తే, కేజీ ధర రూ.665 ఎగసి రూ.93,165కు చేరింది.%మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కమోడిటీ మార్కెట్లు బుధవారం పనిచేయని సంగతి తెలిసిందే. నవరాత్రి ప్రారంభంలో డిమాండ్ పెరగడంతో సెంటిమెంట్ మెరుగ్గా మారిందని, హిందూ పురాణాల ప్రకారం కొత్త వస్తువులను ముఖ్యంగా విలువైన లోహాలను కొనుగోలు చేయడానికి ఇది శుభప్రదమైన వారమని వ్యాపారులు తెలిపారు.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో చురుగ్గా ట్రేడవుతున్న డిసెంబర్ కాంట్రాక్ట్ 10 గ్రాముల ధర ఈ వార్త రాస్తున్న 10 గంటల సమయంలో రూ.200కుపైగా లాభంతో రూ.45,500 వద్ద ట్రేడవుతోంది. ఒక దశలో ధర రూ.400కుపైగా పెరిగింది. వెండి సైతం రూ.1,000కిపైగా లాభంతో రూ. 92,453 వద్ద ట్రేడవుతోంది.

# కియా ఈవీ9.. ధర రూ.1.3 కోట్లు




న్యూఢిల్లీ, అక్టోబర్ 3: దక్షిణ కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..దేశీయ మార్కెట్‌కు మరో ఈవీని పరిచయం చేసింది. ఈవీ 9 పేరుతో విడుదల చేసిన ఈ కారు ధర రూ.1.3 కోట్లుగా నిర్ణయించింది. ఇప్పటికే సంస్థ రూ.61 లక్షల విలువైన ఈవీ 6ని విక్రయిస్తున్న విషయం తెలిసిందే. విదేశాల నుంచి దిగుమతి చేసుకొని ఇక్కడ తయారు చేస్తున్నవి ఈ రెండు మాడళ్లు. దీంతోపాటు రూ.63.9 లక్షల ధర కలిగిన కార్నివాల్ లిమౌసైన్ మాడల్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగూలీ మాట్లాడుతూ%౯%వచ్చే ఏడాది మాస్ సెగ్మెంట్‌లో తొలి ఈవీ కారును విడుదల చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 2030 నాటికి వార్షిక విక్రయాలు 4 లక్షల యూనిట్లు లక్ష్యంగా పెట్టుకున్న సంస్థ ఇందుకోసం మాస్ సెగ్మెంట్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు.

# జీపే ద్వారా 'బంగారు' రుణాలు

## ముత్తూట్ ఫైనాన్స్‌తో ఒప్పందం

## ప్రాంతీయ భాషలలో జెమినీ ఏఐ

## గూగుల్ ఇండియా సదస్సులో వెల్లడి

న్యూఢిల్లీ: దేశీయంగా కార్యకలాపాలను మరింత విస్తరించనున్నట్లు గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ తాజాగా పేర్కొంది. దీనిలో భాగంగా మొబైల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ జీపే బంగారు ఆభరణాలపై రుణాలు అందించనున్నట్లు పేర్కొంది. ఇందుకు ముత్తూట్ ఫైనాన్స్‌తో చేతులు కలిపినట్లు వెల్లడించింది. అంతేకాకుండా ఏఐ అసిస్టెంట్ జెమినీ లైవ్‌ను హిందీ భాషలో ప్రారంభించినట్లు తెలియజేసింది. తదుపరి దశలో మరో 8 ప్రాంతీయ భాషలలో జెమినీ సేవలు లభ్యంకానున్నట్లు వెల్లడించింది. గూగుల్ ఫర్ ఇండియా 10వ సదస్సులో ఇంకా పలు విషయాలను తెలియజేసింది. వీటి ప్రకారం దేశవ్యాప్తంగా ప్రజలు చౌక వడ్డీ రేట్లలో గోల్డ్ లోన్ సౌకర్యాన్ని వినియోగించుకొవచ్చు. ఇందుకు రుణగ్రహీతలకు సౌకర్యవంతమైన అవకాశాలను కల్పిస్తోంది. మరోపక్క రుణదాతలకు సెక్యూరిటీని అందిస్తోంది. కాగా.. ప్రపంచ పసిడిలో ఇండియా వాటా 11 శాతమని గూగుల్ ఇండియా ఎండీ రోమ దత్త చోబే తెలియజేశారు. ఏఐ అసిస్టెంట్ జెమినీ లైవ్ యూజర్లలో 40శాతానికిపైగా వాయిస్ ద్వారానే సేవలను వినియోగించుకుంటున్నట్లు గూగుల్ ఇండియా ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ హేమ బూదరాజు పేర్కొన్నారు. ప్రస్తుతం హిందీ భాషలో జెమినీ లైవ్‌ను ఆవిష్కరించినట్లు తెలియజేశారు.

# హైదరాబాద్‌లో ఇళ్ల అమ్మకాలకు ఏమైంది?

న్యూఢిల్లీ: హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా ఏడు ప్రముఖ పట్టణాల్లో ఇళ్ల అమ్మకాలు జూలై%-%సెప్టెంబర్ మధ్య కాలంలో 11 శాతం మేర క్షీణించాయి. మొత్తం 1.07 లక్షల యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో విక్రయాలు 1,20,290 యూనిట్లుగా ఉన్నాయి. ఈ వివరాలను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ అనరాక్ ఓ నివేదిక రూపంలో విడుదల చేసింది.

కొత్త ఆవిష్కరణలు తక్కువగా ఉండడం, అదే సమయంలో ఇళ్ల ధరలు సగటున 23 శాతం పెరగడం అమ్మకాల క్షీణతకు కారణాలుగా పేర్కొంది. ముఖ్యంగా హైదరాబాద్ మార్కెట్లో అమ్మకాలు ఏకంగా 22 శాతం తగ్గి 12,735 యూనిట్లుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో 16,375 యూనిట్లు అమ్ముడుపోవడం గమనార్హం.

**పట్టణాల వారీగా..**

- పుణెలో క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చితే 17 శాతం తక్కువగా 19,050 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి.
- ఢిల్లీ ఎన్సీఆర్‌లో అమ్మకాలు 15,570 యూనిట్లుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో విక్రయాల కంటే 2% తక్కువ.
- బెంగళూరులో ఇళ్ల విక్రయాలు 8 శాతం క్షీణించి 15,025 యూనిట్లుగా ఉన్నాయి.
- కోల్‌కతా పట్టణంలో 25 తక్కువగా 3,980 యూనిట్ల విక్రయాలు జరిగాయి.
- చెన్నైలో 4,510 యూనిట్ల ఇళ్లు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో విక్రయాలు 4,945 యూనిట్ల కంటే 9% తగ్గాయి.
- హైదరాబాద్‌లో ధరల పెరుగుదల అధికం
- ఏడు ప్రముఖ పట్టణాల్లో హైదరాబాద్‌లోనే ఇళ్ల ధరల పెరుగుదల అధికంగా 32 శాతం మేర నమోదైంది. "నిర్మాణంలోకి వినియోగించే ఉత్పత్తుల ధరలు పెరగడం, అమ్మకాల్లోనూ గణనీయమైన వృద్ధితో.. ఏడు ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు మొత్తం మీద 23 శాతం మేర పెరిగాయి. చదరపు అడుగు ధర రూ.6,800 నుంచి రూ.8,390కు పెరిగింది"అని అనరాక్ నివేదిక తెలిపింది.
- పండుగల కాలంలో డిమాండ్

"అన్ని ప్రముఖ పట్టణాల్లోనూ ఇళ్ల అమ్మకాలు క్షీణించాయి. టాప్%-%7 పట్టణాల్లో నూతన ఇళ్ల యూనిట్ల సరఫరా జూలై%-%సెప్టెంబర్ మధ్య 19 శాతం తగ్గి 93,750 యూనిట్లుగానే ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంలో 1,16,220 కొత్త యూనిట్ల సరఫరా నమోదైంది. ఆవిష్కరణల కంటే విక్రయాలు ఎక్కువగా ఉండడం..



డిమాండ్%-%సరఫరా సమీకరణం బలంగా ఉండడాన్ని సూచిస్తోంది"అని అనరాక్ చైర్మన్ అనుజ్‌పురి తెలిపారు. అధిక ధరలకు తోడు, వర్షాకాలం కావడం విక్రయాలు తగ్గడం వెనుక ఉన్న అంశాలుగా పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ వేషం, భాష మారిపోయాయి

### అధికారం వచ్చిన తర్వాత పవన్ లో మార్పులు

### ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్రా ఏఐసీసీ అగ్రనేత హుల్ గాంధీపై విమర్శలు చేయడం పెద్ద జోక్ అని విమర్శించారు. అధికారం వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ వేషం, భాష మారిపోయాయని ఎద్దేవా చేశారు. డిప్యూటీ సీఎంగా అన్నివర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇవాళ(శుక్రవారం) షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... అన్ని మతాలను పవన్ కళ్యాణ్ సమానంగా చూడాలని కోరారు. ఒక మతానికే ప్రతినిధిగా పవన్ వ్యవహారిస్తున్నారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఆ వేషం వేసుకుని హిందూ మతం గురించి మాట్లాడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ చర్యల వల్ల ఇతర మతాలను ఆచరించే వారిలో అభద్రతా భావం ఏర్పడదా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డైరెక్షన్‌లో పవన్ కళ్యాణ్ యాక్ట్ చేస్తున్నారని విమర్శలు చేశారు. ఆర్.యస్.యస్ భావజాలం బీజేపీ పాటిస్తుందని వైఎస్ షర్మిల ఆరోపించారు. జనసేన సెక్యులర్ పార్టీ అనుకున్నామని.. కానీ పవన్ కూడా ఆర్.యస్.యస్ సిద్ధాంతంతో వెళ్తున్నారా అని వైఎస్ షర్మిల నిలదీశారు. మణిపూర్‌లో క్రైస్తవులపై ఊచకోత కోస్తే పవన్ ఎందుకు మాట్లాడరని వైఎస్ షర్మిల అడిగారు. ఇతర మతాల వారు ఓట్లు వేస్తేనే పవన్ గెలిచారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పుడు ఒకే మతం అంటున్న పవన్‌ను ఇతర మతాల వారు ఆదరిస్తారా అని వైఎస్ షర్మిల నిలదీశారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ యాత్ర చేశారని గుర్తు చేశారు. అటువంటి నేతను... పవన్ కళ్యాణ్ విమర్శిస్తున్నారని మండిపడ్డారు.

## హైకోర్టులో సజ్జలకు ఊరట..

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి ముందస్తు బెయిల్ పిటీషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నెల 25వ తేదీ వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఘటన జరిగిన రోజున సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉన్నారని.. ఈ కేసులో నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఉందని పోలీసుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు.

## టీటీడీ లడ్డూ విషయంలో కల్తీ జరగలేదు..

### న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నాం

### వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** టీటీడీ లడ్డూ విషయంలో గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని మాట్లాడారని.. సీబీఐ విచారణతో న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. లడ్డూ వివాదంపై ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. లడ్డూ విషయంలో పొలిటికల్ కామెంట్ చేయొద్దని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో నిజాలు బయటపెట్టేలా విచారణ జరిపించాలని పిటిషన్ వేయడం జరిగిందన్నారు.

## ఇజ్రాయిల్ ఎప్పటికీ గెలవలేదు

### సుప్రీంలీడర్ ఖమేనీ కీలక వ్యాఖ్యలు

**ఇజ్రాయిల్,(క్రైమ్ మిర్రర్):** హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం, ఇజ్రాయిల్‌పై ఇరాన్ 200కి పైగా బాలిస్టిక్ క్షిపణి దాడుల తర్వాత తొలిసారి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఉపన్యసించారు. "మేము మా శత్రువులను ఓడిస్తాము" అని ఖమేనీ ఇరాన్ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. శుక్రవారం తన ఉపన్యాసంలో ఇజ్రాయిల్‌కి వ్యతిరేఖంగా పాలస్తీనియన్లకు, లెబనీస్ ప్రజలకు మద్దతు తెలిపారు. తమ శత్రువులను ఓడించాలని ప్రతిజ్ఞ చేశారు. టెహ్రాన్‌లోని ఒక మసీదు వద్ద వేలాది మంది మద్దతుదారులను ఉద్దేశించి ఖమేనీ మాట్లాడారు. ఇటీవల ఇజ్రాయిల్‌పై జరిగిన క్షిపణి దాడుల్ని "ప్రజాసేవ"గా అభివర్ణించారు. హమాస్ లేదా హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ఎన్నటికీ విజయం సాధించలేదని, ఇరాన్ మీతో ఉందని అతను ప్రకటించాడు.ఇటీవల హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం తర్వాత ఖమేనీ రహస్య ప్రాంతానికి వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. అతడి ప్రాణాలకు ఇజ్రాయిల్ నుంచి ప్రమాదం ఉందనే నివేదికల నేపథ్యంలో ఈ వార్తలు సంచలనంగా మారాయి. ఇదిలా ఉంటే, గత ఐదేళ్లలో తొలిసారిగా ఖమేనీ శుక్రవారం రోజు ఉపన్యసించారు. మంగళవారం ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్ వార్నింగ్ ఇచ్చింది. ఖమేనీ తన ప్రసంగంలో హసన్ నస్రల్లాని కొనియాడారు. నస్రల్లా మనతో లేకున్నా, అతడి ఆత్మ, అతడి మార్గం మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని చెప్పాడు. అతడి బలిదానం మరింత ప్రభావాన్ని పెంచుతుందని అన్నాడు. నస్రల్లా మరణం వృథా కాదని, మన విశ్వాసాన్ని బలపరుస్తూనే ఉంటుందని, శత్రువులకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. లెబనాన్ రక్తపాతంలో ఉన్న ప్రజలకు సాయం చేయడానికి జిహాద్, అల్ అక్సా మసీదు కోసం యుద్ధానికి మద్దతు ఇవ్వడం ముస్లింలందరి విధి, బాధ్యత అని ఆయన అన్నారు.


## ఏపీ మహిళలకు

# దసరా కానుక

### ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాని ప్రభుత్వం అడుగులు

### మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించే అవకాశం

### ఈ నెల 10న చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం!



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీ ప్రజలకు దసరా కానుకను ఇస్తుందా అంటే భారీగానే అని ప్రచారం సాగుతోంది. ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు అని అంటున్నారు. అందులో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో కొన్నింటిని అయినా దసరా నుంచి అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు అని అంటున్నారు. మహిళలకు దసరా కానుకగా ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే వరాన్ని బాబు ఇవ్వబోతున్నారు అని పెద్ద ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. మహిళలకు ఉచిత బస్సు సదుపాయం విషయం మీద మంత్రి వర్గం సీరియస్ గనే చర్చిస్తుంది అని అంటున్నారు. ఇప్పటికే ఆర్టీసీ అధికారుల బృందం కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో పర్యటించి వచ్చి మరీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందించారు అని అంటున్నారు. ఆ నివేదిక మీద మంత్రి వర్గం కీలకమైన నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది అని అంటున్నారు. అంటే సొంత జిల్లాలో మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడికి అయినా వెళ్లవచ్చు. మరి దీనికి సంబంధించి విధి విధానాలను కూడా ఖరారు చేశారు అని అంటున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఈ చాన్స్ అని అంటున్నారు. పేదరికమే కొలమానంగా ఈ ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించాలా లేక అందరికీ అవకాశం ఇవ్వాలా అన్న చర్చ కూడా ఉంది. అదే సమయంలో కొన్ని బస్సులను మాత్రమే ఫ్రీ సర్వీస్ కోసం రిజర్వ్ చేసి పెడితే మిగిలిన బస్సులలో ఆదాయం వస్తుంది అలాగే ప్రయాణీకులు అందరూ వాటిలో ప్రయాణించేందుకు వీలు ఉంటుందని కూడా ఆలోచిస్తున్నారుట. అదే విధంగా ఈ నెలాఖరున వచ్చే దీపావళి నుంచి ఉచితంగా మహిళలకు మూడు వంట గ్యాస్ సిలిండర్లను కూడా ఇచ్చే పథకానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇక మహిళలు పద్దెనిమిదేళ్ళు నిండితే చాలు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న దాని మీద కూడా మంత్రి మండలి చర్చిస్తుందని అయితే అది మాత్రం ఇపుడే కాదని విధి విధానాలు పూర్తిగా రూపొందించిన మీదటనే నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా రైతులకు ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇచ్చే పథకాన్ని కూడా పీఎం కిసాన్ పథకంతో జత చేయడం ద్వారా ఆరు వేల రూపాయల భారాన్ని తగ్గించుకుంటూ మిగిలిన మొత్తానికి విడతల వారీగా అందచేయడానికి చూస్తున్నారని చెబుతున్నారు. ఈ పథకాన్ని సంక్రాంతికి అమలు చేసే విషయం కూడా మంత్రి మండలి సమావేశంలో చర్చిస్తారు అని అంటున్నారు. ఇక తల్లికి వందనం పథకం అయితే వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలని అనుకుంటున్నారు. ఏది ఏమైనా టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యేలోపుగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ అమలు చేయాలని పట్టుదలగా ఉన్నారని అంటున్నారు.



## పార్టీ శ్రేణులతో జగన్మోహన్ రెడ్డి

# వరుస సమావేశాలు

### రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గత మూడు రోజులుగా పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజాగా పార్టీ సీనియర్ నేతలతో జగన్ తాడేపల్లిలో సమావేశమై రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఏయే జిల్లాల్లో ముఖ్య నాయకులు పార్టీ వీడారు, రానున్న రోజుల్లో పార్టీని వీడనున్న నేతలు ఎవరనే విషయాన్ని జగన్ సీనియర్లను అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. వీలైనంతవరకు పార్టీని వీడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. మరోవైపు పార్టీలో మండలస్థాయి నాయకుల నుంచి జిల్లా స్థాయి నాయకుల వరకు చాలామంది అసంతృప్తితో ఉన్నారనే విషయాన్ని నాయకులు జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతలు కొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, దీంతో క్షేత్రస్థాయి కేడర్ సైతం ముందుకు రావడం లేదని చెప్పగా.. ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, యాక్టివ్‌గా ఉండే నాయకులకు పార్టీలో పదవులు ఇద్దామని జగన్ చెప్పినట్లు చర్చ జరుగుతోంది. అదే విధంగా పార్టీ అంతర్గత వ్యవహారాలపై సీనియర్ నేతలతో జగన్ చర్చించారట. కూటమి ప్రభుత్వంపై విమర్శల విషయంలో వేగం పెంచాలని జగన్ సీనియర్ నేతలతో చెప్పినట్లు తెలుస్తోంది. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగేలా అవసరమైతే అసత్య ప్రచారానికి వెనుకాడవద్దని దిశానిర్దేశం చేశారనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి కూటమి ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తిగానే ఉన్నట్లు వైసీపీలోనే కొందరు సీనియర్ల చర్చించుకుంటున్న నేపథ్యంలో.. ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలని, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కాకపోయినా హామీల విషయంలో విఫలమైందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగన్ చెప్పారట. లడ్డూ వివాదంలో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిన నేపథ్యంలో.. ఈ వివాదంలో కూటమి ప్రభుత్వాన్ని దోషిగా చూపించే ప్రయత్నం చేయాలనే విషయం చర్చించినట్లు తెలుస్తోంది.

## భార్యను గొడ్డలితో అతి కిరాతకంగా హత్య చేసిన భర్త

### నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో ఘటన

**నంద్యాల,(క్రైమ్ మిర్రర్):** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామంలో భర్త రామ్మోహన్ భార్యను గొడ్డలితో అతి కిరాతకంగా హత్య చేసిన ఘటన సంచలనం రేకెత్తించింది. అనంతపురం జిల్లా యాడికి మండలం కోనప్పలపాడు గ్రామానికి చెందిన రామ్మోహన్‌కు పార్వతిని ఇచ్చి వివాహం చేశారు. వివాహం జరిగిన రెండు సంవత్సరాల నుంచి కుటుంబంలో తరచు గొడవలు జరుగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తరచుగా గొడవలు జరుగుతున్న నేపథ్యంలో పుట్టినిల్లు అయిన కనకాద్రిపల్లెలో పార్వతి నివాసం ఉంటుంది. భర్త రామ్మోహన్ తాగుడుకు బానిసై జులాయిగా తిరుగుతుండేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. జులాయిగా తిరుగుతున్న రామ్మోహన్ మూడు నెలలకు ఒకసారి ఆరు నెలలకు ఒకసారి భార్య వద్దకు వచ్చి వెళ్తుండేవాడు. బుధవారం రాత్రి మద్యం సేవించి రామ్మోహన్ భార్య పార్వతిని గొడ్డలితో అతి కిరాతకంగా హత్య చేసి కత్తితో విచక్షణ రహితంగా శరీర భాగాలు కోసి పరారైయ్యాడు. ఉదయం లేచిన తన కుమారుడు పవన్ కుమార్ రక్తపు మడుగులో ఉన్న తల్లిని చూసి పరిగెత్తి పక్కనే ఉన్న అవ్వగారికి విషయం చెప్పాడు. పార్వతి కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి రక్తపు మడుగులో ఉన్న పార్వతి అప్పటికే మృతి చెందిది. మృతి చెందిన పార్వతిని చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

# త్రేతా యుగం నుంచి సనాతన ధర్మం..

### తానే కనిపెట్టినట్లు పవన్ వ్యవహారిస్తున్నారు

### మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** గత ప్రభుత్వంలో 4 నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు కల్పించింది.. కానీ, నేటి ప్రభుత్వంలో ఊరికో మద్యం షాపు అంటూ ఫైర్ అయ్యారు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి.. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాలు లేవు%రా% ఒక్క ఉద్యోగ కల్పన లేదు, వున్న ఉద్యోగస్తులను తొలగిస్తుంది నేటి ప్రభుత్వం అని దుయ్యబట్టారు.. గత ప్రభుత్వంలో గాంధీ జయంతికి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యానికి పునాది అయ్యిందన్నారు.. నేటి ప్రభుత్వంలో ఊరికో మద్యం షాపు.. ప్రస్తుత ప్రభుత్వం సచివాలయ, వాలంటరీ వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు.త్రేతాయుగం నుంచి సనాతన ధర్మం నడుస్తోంది.. నేడు సనాతన ధర్మాన్ని తానే కనిపెట్టినట్లు పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు శ్రీకాంత్ రెడ్డి.. సనాతన ధర్మం గురించి ఎవరు కించపరిచిన దాఖలాలు లేవు.. సనాతన ధర్మం పవన్ కు ఎందుకు గుర్తొచ్చింది..? గతంలో కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టేవారు.. ఇప్పుడు మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు.. అని దుయ్యబట్టారు.. నేడు రాష్ట్రంలో ఒక పక్క అతివృష్టి, మరోపక్క అనావృష్టి సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించకుండా డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారు.. ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేదు.. అనావృష్టితో సతమవుతున్న రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.. గత ప్రభుత్వం కడప కొప్పర్తికి %మీవీజు% ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ తీసుకొచ్చింది.. నేడు ప్రభుత్వం %మీవీజు% ను, రాయలసీమలో లా యూనివర్సిటీని శ్రీబాగ్ వడంబడిక ప్రకారం ఉండాల్సిన హైకోర్టును ఇక్కడ లేకుండా తరలిస్తున్నారు.. రాయలసీమను అన్ని విధాల నిర్లక్ష్యం చేస్తున్నారు.. రాజకీయ నాయకులకు ఎవరి ప్రాంతాలపై వారికి మక్కువ ఉంటుంది.. అయినప్పటికీ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు.ఇక, ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన పీఆర్సీని వెంటనే ఇవ్వాలని కోరారు గడికోట.. ఉద్యోగస్తులకు జగన్ ప్రభుత్వం ఐఆర్ ప్రకటించింది.. కానీ, ఉద్యోగస్తులకు, రైతులకు, మహిళలకు, యువతకు గత నాలుగు నెలలుగా చేసింది ఏమీ లేదని విమర్శించారు.. అమ్మ ఒడి లేకపోవడం వల్ల 24 శాతం బడులలో హాజరు సంఖ్య పడిపోయింది.. పోలవరం విషయంపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక చూస్తే చంద్రబాబు ఎంత నిర్లక్ష్యం చేశారో తెలుస్తోంది.. స్పిల్ వే పూర్తి చేయకుండానే మెయిన్ ప్రాజెక్ట్ చేపట్టడం వల్ల 2018 లో వరదల్లో కొట్టుకుపోయింది.. సమస్యలు వచ్చినప్పుడు కోసం వాటి పరిష్కారం కోసం చొరవ చూపకుండా సున్నితమైన అంశాలను తెరపై తెచ్చి డైవర్షన్ పాలిటిక్స్ కు తెర తీస్తున్నారు.. తిరుమల లడ్డూ విషయంలో కూడా చంద్రబాబుకు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది.. ఉచిత ఇసుక అన్నారు.. అది అందక నేడు భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. శాంతి భద్రతల విషయంలో నందికొట్కూరు సంఘటన పరిష్కారం కాకమునుపే పుంగనూరులో పసి పాపను దారుణంగా చంపేశారు అంటూ మండిపడ్డారు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి..

## అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన కేజ్రీవాల్




**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి పదవికి గత నెలలో రాజీనామా చేసిన 'ఆప్' జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తన అధికారిక నివాసమైన నార్త్ ఢిల్లీ సివిల్?లైన్స్ లోని 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ రెసిడెన్స్‌ను శుక్రవారంనాడు ఖాళీ చేశారు. లుటియంస్ జోన్‌కు ఆయన మకాం మారుస్తున్నారు. ఆయన అధికారిక నివాసానికి ఉదయం రెండు మినీ ట్రక్కులు చేరుకోవడంతో షిఫ్టింగ్ ప్రక్రియ మొదలైంది. కేజ్రీవాల్, ఆయన భార్య సునిత కేజ్రీవాల్, కుమారుడు ఒక కారులోనూ, ఆయన తల్లిదండ్రులు, కుమార్తె మరో కారులోనూ బయలుదేరారు. మండి హౌస్ సమీపంలోని ఫరోజ్‌షా రోడ్డులో ఉన్న పంజాబ్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిట్టల్ అధికారిక నివాసంలో కేజ్రీవాల్ కుటుంబ సభ్యులు ఉండనున్నారు. ఈ బంగ్లా రవిశంకర్ శుక్లా లేన్‌లోని ఆప్ ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉంది.కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన 2015 నుంచి సివిల్‌లైన్స్‌లోని 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డు నివాసంలోనే ఉంటున్నారు. సీఎంగా రాజీనామా చేసిన తర్వాత అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తన నివాసాన్ని కేజ్రీవాల్ ఎంచుకోవడంపై 'ఆప్' ఎంపీ మిట్టల్ ఒక వీడియో సందేశంలో సంతోషం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ రాజీనామా చేసినప్పుడు ఆయనకు ఉండటానికి ఇల్లు లేదనే విషయం తెలిసి ఢిల్లీలోని తన నివాసానికి గెస్ట్‌గా రావాలని తాను కోరానని చెప్పారు.

# నేటి నుంచే టికెట్ల విక్రయం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: భారత్, బంగ్లాదేశ్ మధ్య ఈనెల 12న హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో జరగాల్సిన మూడో టీ20 మ్యాచ్‌కు శనివారం నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయించనున్నట్టు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్ మోహన్‌రావు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పేటీఎం ఇన్‌సైడర్ వెబ్‌సైట్/ఆప్‌లో టికెట్లను విక్రయించనున్నట్టు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్లను ఈనెల 8 నంచి 12 దాకా జింఖానా మైదానంలో రిడంప్షన్ చేసుకోవాలని సూచించారు. ఆఫ్‌లైన్‌లో టికెట్లను విక్రయించడం లేదని ఆయన స్పష్టం చేశారు.



# సబలెంకకు షాక్

బీజింగ్ (చైనా): ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్‌తో పాటు ఇటీవలే ముగిసిన యూఎస్ ఓపెన్ గెలిచిన జోరుమీదున్న ప్రపంచ రెండో ర్యాంకర్ అరీనా సబలెంక (బెలారస్)కు చైనా ఓపెన్‌లో అనూహ్య షాక్ తగిలిం ది. ఈ టోర్నీ మహిళల క్వార్టర్స్‌లో సబలెంక.. 6-7 (5/7), 6-2, 4-6తో కరోలినా ముచో వా (చెక్ రిపబ్లిక్) చేతిలో పరాభవం పాలైంది. దీంతో ఆమె 15 వరుస విజయాలకు బ్రేక్ పడ్డటైంది. సెమీస్‌లో ముచోవా.. చైనా అమ్మాయి కిన్వెన్ జంగ్‌తో తలపడనుంది. మరో సెమీస్ కోకో గాఫ్, పౌలా బడోసా మధ్య జరుగనుంది.

# రెండో రౌండ్‌కు బోపన్న ద్వయం




షాంఘై (చైనా): భారత టెన్నిస్ డబుల్స్ ఆటగాడు రోహన్ బోపన్న, తన సహచర ఆటగాడు ఇవాన్ డొడిగ్ (క్రొయేషియా) ఏటీపీ మాస్టర్స్ 1000 షాంఘై టోర్నీ రెండో రౌండ్‌కు ప్రవేశించారు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో బోపన్న-డొడిగ్ జోడీ.. 6-4, 6-3తో వరుస సెట్లలో పాబ్లొ కరెనొ-పెడ్రొ మార్టిన్ (స్పెయిన్)ను వరుస సెట్లలో ఓడించింది.

# భారత్‌కు భంగపాటు

## తొలి మ్యాచ్‌లో భారత్ ఘోర ఓటమి
## కివీస్ సునాయస విజయం
## బ్యాటింగ్ వైఫల్యంతో టీమ్‌ఇండియా కుదేలు
## మహిళల టీ20 ప్రపంచకప్

**మహిళల టీ20 ప్రపంచకప్ వేటను భారత్ ఓటమితో ప్రారంభించింది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగిన టీమ్‌ఇండియాకు బ్యాటింగ్ వైఫల్యంతో న్యూజిలాండ్ చేతిలో పరాభవం తప్పలేదు. కివీస్ నిర్దేశించిన 161 పరుగుల మోస్తరు లక్ష్య ఛేదనలో భారత టాపార్డర్ దారుణంగా విఫలమవడంతో ఓటమి అనివార్యమైంది. స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ తీవ్ర ంగా నిరాశపరిచారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న కివీస్.. టోర్నీని ఘనంగా మొదలుపెట్టింది.**




దుబాయ్: భారీ ఆశలతో మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీకి వెళ్లిన భారత క్రికెట్ జట్టుకు తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాభవం ఎదురైంది. మొదటి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేనకు న్యూజిలాండ్ షాకిచ్చింది. దుబాయ్ లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో కివీస్ అమ్మాయిలు.. భారత్‌ను 58 పరుగుల తేడాతో ఓడించి టోర్నీలో ఘనంగా బోణీ కొట్టారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. కెప్టెన్ సోఫీ డివైన్ (36 బంతుల్లో 57 నాటౌట్, 7 ఫోర్లు) ధనాధన్ ఆటతో విరుచుకుపడగా ఓపెనర్ ప్లిమ్మర్ (23 బంతుల్లో 34, 3 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా ఆడింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్ (2/27) రాణించింది. లక్ష్య ఛేదనలో భారత్ 19 ఓవర్లలో 102 పరుగులకే కుప్పకూలింది. భారత్ తరఫున ఒక్క బ్యాటర్ కూడా 20 పరుగుల మార్కును అందుకోలేకపోయారు. హర్మన్‌ప్రీత్ కౌర్ (15) టాప్ స్కోరర్. కివీస్ పేసర్ రోస్‌మెరీ మెయిర్ (4/19), లీ తహుహు (3/15), ఈడెన్ కార్సన్ (2/34) ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. డివైన్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

**రాణించిన డివైన్, ప్లిమ్మర్..**

మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ ఆది నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు సూజి బేట్స్ (27), ప్లిమ్మర్ తొలి వికెట్‌కు 7.4 ఓవర్లలోనే 67 పరుగులు జతచేశారు. వీరి దూకుడుతో 6.4 ఓవర్లలోనే ఆ జట్టు అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని పూర్తిచేసింది. తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో నాలుగో బంతికి బేట్స్‌ను ఔట్ చేసి ఈ జోడీని విడదీసింది. మరుసటి ఓవర్లోనే ప్లిమ్మర్.. ఆశా శోభన బౌలింగ్‌లో స్మృతి మంధానకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఆ తర్వాత కివీస్ ఇన్నింగ్స్ కాస్త నెమ్మదించింది. డివైన్ సింగిల్స్‌కే పరిమితమైంది. అమెలియా కెర్ (13)ను రేణుకా వెనక్కి పంపింది. కానీ దీప్తి శర్మ 18వ ఓవర్లో బ్రూక్ హాలిడే (16) రెండు ఫోర్లు కొట్టగా డివైన్ కూడా ఓ బౌండరీ బాది స్కోరు వేగాన్ని పెంచింది. ఆఖరి ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించిన డివైన్.. హాఫ్ సెంచరీని పూర్తిచేసుకుంది.

**భారత్ టపటప..**

మోస్తరు లక్ష్య ఛేదనలో భారత్ రెండో ఓవర్ నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మ (2) రెండో ఓవర్ తొలి బంతికే ఈడెన్ కార్సన్‌కు రిటర్న్ క్యాచ్ ఇవ్వడంతో భారత వికెట్ల పతనం మొదలైంది. ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండరీకి తరలించిన స్మృతి మంధాన (12) కూడా కార్సన్ 5వ ఓవర్లో గ్రీన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరింది. మెయిర్ 6వ ఓవర్లో హర్మన్‌ప్రీత్ వికెట్ల ముందు దొరికిపోయింది. టీమ్‌ఇండియా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్న జెమీమా రోడ్రిగ్స్ (13), రిచా ఘోష్ (12) తీవ్రంగా నిరాశపరిచారు. సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (13), బౌలింగ్ ఆల్‌రౌండర్ పూజా వస్త్రకార్ (8) సైతం విఫలమయ్యారు. ఈ టోర్నీలో భారత్.. ఆదివారం దాయాది పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉంది.

సంక్షిప్త స్కోర్లు

**న్యూజిలాండ్:** 20 ఓవర్లలో 160/4 (డివైన్ 57 నాటౌట్, ప్లిమ్మర్ 34, రేణుకా 2/27, ఆశా 1/22)

**భారత్:** 19 ఓవర్లలో 102 ఆలౌట్ (హర్మన్‌ప్రీత్ 15, జెమీమా 13, మెయిర్ 4/19, తహుహు 3/15)

# సఫారీల శుభారంభం

## వెస్టిండీస్‌పై ఘనవిజయం




దుబాయ్: రెండేండ్ల క్రితం తమ సొంతగడ్డపై జరిగిన మహిళల టీ20 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా.. 2024 ఎడిషన్‌ను విజయంతో ఆరంభించింది. శుక్రవారం దుబాయ్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా గ్రూప్-బీలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా పది వికెట్ల తేడాతో విండీస్‌ను చిత్తుచిత్తుగా ఓడించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన విండీస్.. సఫారీ బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 118 పరుగులు మాత్రమే చేయగలిగింది. స్టఫానీ టేలర్ (41 బంతుల్లో 44 నాటౌట్, 2 ఫోర్లు, 1 సిక్సర్) ఆదుకోవడంతో కరీబియన్ జట్టు ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో నొన్కులులెకొ లబ (4/29) నాలుగు వికెట్లతో విండీస్‌ను కట్టడి చేయగా పేసర్ మరిజన్నె కాప్ (2/14) రాణించింది. ఛేదనను సౌతాఫ్రికా ఓపెనర్లు కెప్టెన్ లారా వోల్వార్ట్ (55 బంతుల్లో 59 నాటౌట్, 7 ఫోర్లు), తజ్మిన్ బ్రిట్స్ (52 బంతుల్లో 57 నాటౌట్, 6 ఫోర్లు) 17.5 ఓవర్లలో పూర్తిచేశారు. విండీస్ బౌలర్లు ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు. లబకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.